మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహదేవపూర్

మావోస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం మండలపరిధి కిష్టరావుపేట గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు తెలపాలన్నారు. గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించొద్దని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ పోలీస్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

గురువారం 16 ఫిబ్రవరి 2023

'వాహన పన్నులు సకాలంలో చెల్లించాలి'

నవతెలంగాణ- ములుగు

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పరిధిలోని వాహనదారులు ఆయా వాహనాలకు సంబంధించిన పన్నులు సకాలంలో చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి పెరంబుదూర్ వేణు బుధవారం తెలిపారు. రెండు జిల్లాలలో గ్రామ పంచాయతీ వాహనాలు, దళితబంధు పథకం ద్వారా పొందిన వాహనాలతో పాటు సుమారు 3000పైగా వాహనాలకు సంబందించి రూ.4కోట్ల పన్నుల బకాయిలు ఉన్నాయని, యజమానులు బకాయిలు చెల్లించాలన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పట్టుబడిన వాహనాలపై చర్యలు తీసుకుంటూ 100 శాతంకు 200 శాతం జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు.

రాష్ట్రానికి అదృష్టం సీఎం కేసీఆర్

నవతెలంగాణ-సుబేదారి

సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి అదృష్టం అని రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. బుధవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో 17న కేసీఆర్ బర్త్ డే సందర్భంగా కేసీఆర్ క్రికెట్ టోర్నీని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి పరిపాలన చేస్తూ, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మంచి పేరు తెచ్చుకున్న నాయకులు కేసీఆర్ అని అన్నారు. చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించినట్టుగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ అహింస మార్గాన రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. ఆయన ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 49 డివిజన్ కార్పొరేటర్ మానస రాంప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు దయాప్రసాద్, రామ్మూర్తి, బీఆర్ఎస్‌వి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

అధిక నష్టాలను నివారించాలి : సీఎండీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అధిక నష్టాలిచ్చే ఫీడర్లను గుర్తించి నష్టాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ ఎ గోపాల్‌రావు అన్నారు. బుధవారం కార్పొరేట్ కార్యాలయంలో భద్రాద్రి, ఖమ్మం జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొత్త సర్వీసుల మంజూరు కాలపరిమితికి లోబడి చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల తరలింపు ప్రభుత్వశాఖ వాహనాల్లోనే చేపట్టాలన్నారు. వ్యవసాయ సర్వీసులు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. టీఎస్ఐపాస్, టవర్ సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలన్నారు. కాలిపోయిన, పనిచేయని మీటర్లను మార్చాలని ఆదేశించారు. రాని బకాయిల వసూళ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. వినియోగదారులతో ఎప్పటికప్పుడు సత్సంబంధాలు మెరుగుపరుచుకుంటూ వారి సమస్యలను తీర్చాలన్నారు. విధిగా అధికారులు హెడ్‌క్వార్టర్‌లో ఉండాలన్నారు. విద్యుత్ చౌర్యం చేసిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. సబ్‌స్టేషన్‌ల నిర్వహణ చేపట్టాలన్నారు. అమ్మకాలలో పురోగతి ఉండాలన్నారు. మెరుగైన సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో హెచ్ఆర్‌డి డైరెక్టర్ బి వెంకటేశ్వర్‌రావు, ఐపిసి, ఆర్ఎసి డైరెక్టర్ పి గణపతి, కమర్షియల్ డైరెక్టర్ సంధ్యారాణి, ఇన్‌చార్జి డైరెక్టర్ వి తిరుపతిరెడ్డి, సీజీఎంలు, ఎస్ఈలు, డీఈలు పాల్గొన్నారు.

అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ల నియామకంలో భాగంగా బుధవారం నుంచి పురుష అభ్యర్థులకు రెండో విడత దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. పోలీస్ నియామక మండలి నిర్దేశించిన అభ్యర్థులు బుధవారం ఉదయం 5గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరయ్యారు. అభ్యర్థులకు సంబంధించిన ధృవీకరణ పత్రాల పరిశీలన, బయోమెట్రిక్ అనంతరం అభ్యర్థులకు 1,600 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. ఈ పరుగులో అర్హత సాధించిన అభ్యర్థులకు మాత్రమే ఎత్తు, లాంగ్ జంప్, షాట్ పుట్ పరీక్షలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన పరీక్షలో 601 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఇందులో 447 మంది అభ్యర్థులు హాజరు కాగా ఇందులో 115మంది అభ్యర్థులు తుది రాత పరీక్షకు అర్హత సాధించారు. ఈ దేహదారుఢ్య పరీక్షలను పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతోపాటు వైద్య సదుపాయాలను పరిశీలించారు క్రైమ్ డిసిపి మురళీధర్, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్‌కుమార్‌తోపాటు ఏసీపీలు, ఆర్ఐలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, ఎఎస్సైలు, కమ్యూనికేషన్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ గౌస్ ఆలంకు సత్కారం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలంను తెలంగాణ ప్రజాసేన ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మకంటి రమేష్ వర్మ, తెలంగాణ ప్రజాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఖాన్, తెలంగాణ ప్రజా సేన జిల్లా ఇన్చార్జి దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు పెట్టె మల్లికార్జున్, ఎంఆర్జి న్యూస్ రిపోర్టర్ తొగరి శంకర్, కళాకారుడు రాగుల శంకర్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సన్మాన సభకు ముదిరాజు నేతలు

నవతెలంగాణ-గణపురం

శాసన మండలి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మొట్టమొదటి సారిగా వరంగల్‌కు వచ్చిన శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్‌ను బుధవారం గణపురం మండలం ముదిరాజ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు చాడ కిష్టస్వామి ,ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి, ధర్మారావుపేట చైర్మన్ ఆకుల రాజయ్య, జోడు ప్రదీప్ ముదిరాజ్, మాల రమేష్, మాలవేణి వేణు. తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది పాదయాత్ర @ 3వరోజు

- పాదయాత్ర బృందానికి సమస్యలు విన్నవించుకున్న కార్మికులు

నవతెలంగాణ-జనగామ డెస్క్

గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది పాదయాత్ర చేపట్టిన విషయం విధితమే. పాలకుర్తి నుంచి పట్నం వరకు చేపట్టిన పాదయాత్రకు జీపీ కార్మికుల నుంచి సమస్యలు వెల్లువలా వస్తున్నాయి. ఈ నెల 12న తెలంగాణ సాయిధ పోరాటంలో రక్తంతో తడిసిన గడ్డ పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి ప్రారంభమైన పాదయాత్ర అమరుల స్పూర్తితో పాలకుర్తి, స్టేషన్‌గణపుర్, జనగామ నియోజక వర్గంలోని నాలుగ మండలాలు, 27 గ్రామల గుండా 75 కిలోమీటర్లు సాగింది. బుధవారం జనగామ జిల్లా పరిధి పెంబర్తి గ్రామం దాటి యాదాద్రి బోనగిరి జిల్లాలోకి ప్రవేశించింది. పాదయాత్ర పాలడుగు భాస్కర్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వేంకటయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ పి గణపతి రెడ్డి, నాయకులు తూనికి మహేష్, పి వినోద్ కుమారులు పాదయాత్రలో పాల్గొంటున్నారు. ఆయా గ్రామల నుంచి సాగిన పాదయాత్ర బృందానికి వివిధ పంచాయతీల్లోని కార్మికులు అనేక సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీల్లో పనిచేసే తమకు ఒక కార్మికుని వేతనాన్ని ఇద్దరు పంచుకునే పరిస్థితి ఉందని,

దీంతో వేతనం సరిపోక చాలీ చాలని బతుకులు వెల్లదీస్తున్నామని విన్నవించుకున్నారు. దేవరుప్పుల మండలంలోని ధర్మపురం గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తగా ఏర్పడ్డ శీత్యాతండా, లక్ష్మణ్ తండా, పడమటి తండ పంచాయితీల కార్మికుల వేతనాలు 6 నెలలుగా చెల్లించడం లేదని బాధతో చెప్పుకున్నారు. అయా గ్రామాలకు క్రీడా ప్రాంగణం, నర్సరీ, స్మశాన వాటికలకు ప్రభుత్వ భూములు లేని గ్రామాలలో భూముల దానం చేసిన వారి కుటుంభాల సభ్యులను పనిలోకి తీసుకోని అప్పటి వరకు పనిచేసిన కార్మికులను తొలగిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాదయాత్ర బృందానికి పార్టీలకు అతీతంగా జెండాలతో సంబంధం లేకుండా సమస్యల ప్రాతిపదికన జీపీ కార్మికులు వారి వారి మస్యలపై వినతి పత్రం ఇస్తూ పాదయాత్రకు మద్దతు తెలిపారు.

కనీస వేతనాలు చెల్లించాలి : పాదయాత్ర రథసారథి పాలడుగు భాస్కర్

పాదయాత్ర బుదవారం జనగామ జిల్లా పరిది దాటి యాదాద్రి భువనగిరి జిల్లాకో ప్రవేశిస్తున్న సందర్భంగా పెంబర్తి వద్ద పాదయాత్ర రథసారథి పాలడుగు భాస్కర్ పెంబర్తి వద్ద నవతెలంగాణాతో మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అశాస్త్రీయంగా జీఓ 51ని విడుదల చేసి 500 జనాబాకు ఒకరి చొప్పున లెక్కించి వారికి రూ.8500 వేతనం నిర్ణయించిందన్నారు. అదనంగా ఉన్న కార్మికులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపించకుండా ఒకరికి ఇచ్చే వేతనాన్నే అందరు పంచుకోవాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. వీరికి కనీస వేతనం రూ.26000 చెల్లించాలన్నారు. ఈలోపు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్టు గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి జీఓ 60 ప్రకారం చెల్లించాలన్నారు. పారిశుద్య కార్మికులకు రూ.15600 చెల్లించాలని, కోరోబార్, బిల్‌కలెక్టర్లకు రూ.19500చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేలిన గ్రిడింద్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 51 ద్వారా గౌరవ ప్రదంగా గడిపిన కారోబార్ల జీవితం మల్టీపర్పస్ వర్కర్స్ విధానంతో అద్వాన్నాంగా మారిందన్నారు. గ్రామ పంతాయితీ కార్మికులకు తిరిగి కెటగిరి వ్యవస్థను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. క్యాటగిరీలు అమలు చేసి అర్హులైన కార్మికులకు పదోన్నతులు కల్పించాలన్నారు.

20వ తేదీన 10 కె రన్...

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా ఈ 20వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 10కే రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి 10 కిలోమీటర్లు ఈ కార్యక్రమం నిర్వహించి కార్మికులకు మద్దతు తెలుపనున్నట్లు తెలిపారు. పాదయాత్ర ముగిసే వరకు గ్రామపంచాయితి కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించి పరిష్కరించక పోతే సీఐటీయూ ఆధ్వర్యంలో మూకుమ్మడి సమ్మెకు వెళ్లామని పాలడుగు భాస్కర్ తెలిపారు. ఈ నెల 12వ తేదీన ప్రారభమైన పాదయాత్ర ఫిబ్రవరి 28వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద భారీ భహిరంగ సభతో ముగుస్తుందన్నారు. ఈలోపు ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు.లేదంటే గ్రామ పంచాయితీ కార్మికులను ఐక్యం చేసి సమ్మెకు దిగత తప్పదన్నారు. గ్రామ పంచాయితీలలో పారిశుద్య పనులు నిర్వహించేది అధిక శాతం దళిత బిడ్డలేనన్నారు. వారి సమస్యల పైన రాష్ట్రంలోని దళిత ఎమ్మెల్యేలు స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేసారు. లేదంటే వారి ఇండ్లను ముట్టడిస్తామిన హెచ్చరించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి బండా ప్రకాష్ : మంత్రి ఎర్రబెల్లి, చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ - హన్మకొండ/సుబేదారి

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఉప సభాపతిగా నియమితులైన బండా ప్రకాష్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం ఇటీవల రాష్ట్ర శాసనమండలి ఉప సభాపతిగా బాధ్యతలు స్వీకరించిన బండా ప్రకాష్ మొదటిసారిగా వరంగల్ విచ్చేసిన సందర్భంగా హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఆరూరి రమేష్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బసవరాజ్ సారయ్య, వరంగల్ ఎంపీ దయాకర్, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ హాజరై బండా ప్రకాష్‌ను సన్మానించారు. అనంతరం దాస్యం వినయభాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లాకు 8 ఎమ్మెల్సీలు రెండు మంత్రి పదవులు ఒక ప్రభుత్వ

చీఫ్‌తో పాటు ఇప్పుడు ఉప సభాపతి పదవి కూడా ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. వరంగల్ జిల్లా ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాబోయే ఎన్నికల్లో 12 సీట్లు గెలిపించి కానుక ఇవ్వాలని కోరారు. బండా ప్రకాష్ ఒక విప్లవకారుడు అని 40 సంవత్సరాలు కాంగ్రెస్ లో పనిచేసిన ఒక్క పదవి కూడా రాలేదని అన్నారు. బీఆర్ఎస్‌లో మాత్రం అతి తక్కువ కాలంలో పార్లమెంటు ఎమ్మెల్సీగా ఇప్పుడు క్యాబినెట్ హెూదా గల ఉపసభాపతి పదవి ఇచ్చి వరంగల్‌కు సముచిత స్థానం కల్పించారని అన్నారు. బండా ప్రకాష్ ముదిరాజుల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ పాటుపడతారని అన్నారు. చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా పై ముఖ్యమంత్రి కేసీఆర్ ,ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ,ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు లకు ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. వరంగల్ జిల్లాకు రాజకీయంగా అనేక పదవులు ఇచ్చారని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేటకు అధిక నిధులు ఇచ్చి ముదిరాజులను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఉపసభాపతి బండ ప్రకాష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ 1982 నుండి ఇద్దరం కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి సుపరిచితులు అని అన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ సార్ కూడా కేసీఆర్ తెలంగాణ సాధిస్తాడని ముందే ఊహించాడని అన్నారు. బీఆర్ఎస్‌లో తాను 2016లో చేరానని, కేసీఆర్‌ను ఎప్పుడూ పదవులు అడగలేదని అన్నారు. అయినా ఇంత గౌరవప్రదమైన పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముదిరాజుల అందరికీ ద్విచక్ర వాహనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, సోదా కిరణ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించివ్వాలి

- మంత్రి ఎర్రబెల్లికి సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లావ్యాప్తంగా 12 కేంద్రాల్లో సుమారు 8500మంది ఇండ్లు లేని నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వారికి జీఓ-58 ప్రకారం పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండలోని సర్క్యూట్ గెస్ట్‌హౌస్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును జిల్లా కమిటీ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల చక్రపాణి మాట్లాడారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేస్తుంటే వాటిని రక్షించి పేదలు గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. మంత్రి జోక్యం చేసుకొని నిలువ నీడలేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను రక్షించి ఆదుకోవాలని కోరారు. ఈ భూపోరాటాల సందర్భంగా నాయకులూ, గుడిసెవాసులపై పెడుతున్న కేసులను ఎత్తివేయాలని కోరారు. గతంలో ప్రభుత్వ భూములను రక్షించి, పోరాటాలు చేసి 30వేలమంది కుటుంబాలకు పట్టాలిప్పించిన చరిత్ర సీపీఐ (ఎం) ఉందని అన్నారు. పేరుమోసిన హయగ్రీవాచారి ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే

వెలికి తీసి సుప్రీం కోర్టు వరకు పోరాడి సాధించి ప్రభుత్వానికి అప్పచెప్పిన చరిత్ర సీపీఐ(ఎం)దేనని అన్నారు. పేదలు గుడిసెలు వేసుకున్న భూములను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సర్వే చేసి పేదలకు పట్టాలిప్పించాలని కోరారు. ఇందుకు మంత్రి స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చినట్టు తెలిపారు. పార్టీ జిల్లా నాయకులు జి ప్రభాకర్ రెడ్డి, గొడుగు వెంకట్, మంద సంపత్, భాను నాయక్, కాడబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివద్ధికి పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం, ఇస్సిపేట, మేదరమెట్ల, అంకుషాపురం, మొగుళ్ళ పల్లి గ్రామాల్లో సుమారు రూ.కోటి40లక్షలతో అభివద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతు బంధు పెట్టుబడి సహాయం, రైతు అకాల మరణం సంభ విస్తే 5 లక్షల రైతు భీమా సౌకర్యం వంటివి అభి వృద్ధి చెందిన దేశాల్లో లేనటువంటి గొప్ప పథకా లన్నారు. అన్ని వర్గాల వారికి పెన్షన్ అందించి భరోసా కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గ్రామాల అభివద్ధికి తాగునీటి సమస్య తీర్చడంలో, వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా,

విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, ఆరోగ్య విషయంలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంలో తదితర వాటిలో వెనక్కి తగ్గకుండా అనేక కార్యాక్రమాలు చేపడుతుందన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం అనేక నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. అనంతరం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమంలో ప్రత్యేక దష్టి లోపం ఉన్న వారికి డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య డాక్టర్ నాగరాణి, నవత ఆధ్వర్యంలో కళ్ళద్దాలను అంద జేశారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించు కోని కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, సర్పంచ్‌లు ధర్మారావు, సునీత రమేష్, అరవింద్‌రెడ్డి, చంద్రమౌళి, డీఈ అత్మారావు, పీఆర్ ఏఈ రమేష్ బాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీకి పరామర్శ

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ పోలునేని రాజేశ్వర్‌రావు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగింది. హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటికి రాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి బుధవారం నేరుగా అయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

బంజారాల సంస్కృతీసాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

బంజారాల సంస్కృతీసాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని, బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి కార్యక్రమాన్ని బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కృష్ణ ఆదిత్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. బంజారాలు ప్రత్యేకమైన సంస్కృతి సాంప్రదాయాలు కలిగి ఉంటారని అన్నారు. బంజారాలు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. బంజారా జాతి బిడ్డలు ఉన్నత చదువులు చదువుకొని సేవాలాల్ మహారాజ్ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దనసరి అనసూయ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, దేవాలయం పూజారి కిషన్ నాయక్, బంజారా సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఢీకొన్న ఆర్టీసీ బస్సు, టిప్పర్

- పలువురికి గాయాలు

నవతెలంగాణ రేగొండ

ఆర్టీసీ బస్సు టిప్పర్ ఎదు రెదురుగా ఢీకొన్న సంఘట నలో పలువురికి గాయాలైన సంఘటన బుధవారం రేగొండ మండలంలోని రూపి రెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం.. పరకాల,భూపాలపల్లి ప్రధాన రహదారిపై భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పరకాలకు వెళ్తున్న క్రమంలో పరకాల నుండి భుపాలపల్లికి ఎదురెదురుగా వస్తున్న టిప్పర్‌లు ఢీకొట్టాయి. టిప్పర్ డ్రైవర్ రాజ్ కుమార్ కు బలమైన గాయాలయ్యాయి. ఆర్టిసి బస్సులో ప్రయాణిస్తున్న రేగొండ మండలంలోని కనిపర్తి గ్రామానికి చెందిన స్వరూప, గుర్రం సమ్మక్క, నరసయ్య యాదగిరి, అలాగే మహాదేవపూర్ మండలం చెందిన వరలక్ష్మి, రిషిలకు తీవ్రమైన గాయాలు కాగా మరో 10 మందికి గాయలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గాయలైన వారిని పరకాల, వరంగల్ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీఓ సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని సూరారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఎంపీడీవో ఏం శంకర్‌నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డితోకలిసి 118 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, ఉపాధిహామీ ఏపీఓ రమేష్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో కలపాలనే తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం అస్సెంబ్లీ సమావేశాలలో 11 కులాలు(వాల్మీకి బోయ,కాయితి లంబాడా,బెదర్, కిరాతక,నిసాది, పెద్దబోయలు,తలయారీ,చందువళ్ళ,బాట్ మదురలు,చమర్ మదురలు)లను ఎస్టీ జాబితాలో కలపాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ఆమోదానికి పంపడాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూదుల శంకర్, పొలం రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలోని పాత ఎర్ర చెరువు సమీపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాల ఆదివాసీ వ్యతిరేక విధానాల వల్ల చెంచులు, నాయకపోడ్‌లు అంతరించిపోయే దశలో ఉన్నారన్నారు. ఇప్పుడు మరిన్ని కులాలను కలపడం వల్ల ఆదిమ తెగలు అన్నింటికీ అప్రమాదం పొంచి ఉందన్నారు. ఆదిమ తెగలను లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పెట్టుకున్నాయని విమర్శించారు. ఇటీవల కేంద్ర బీజేపీ ప్రభుత్వం కూడా 15 కులాలను కలిపిందని గుర్తు చేశారు. ప్రభుత్వాలకు చిత్త శుద్ధి ఉంటే ఏ కులంలో ఉన్న పేద వారినైనా గుర్తించి అభివద్ధి చేయవచ్చన్నారు. ఇలా షెడ్యూల్డ్ జాబితాలో ఇతర కులాలను కలపడమంటే ఆదివాసులను అంతం చేయడమేనని అన్నారు. ఆదివాసీ ప్రాంత సహజ వనరులను, ఖనిజ సంపదని స్వదేశీ,విదేశీ బహుళజాతి కంపెనీలకు దోచి పెట్టడానికేనని మండిపడ్డారు. పేదప్రజలను గందరగోలపర్చే విధానాలను ప్రభుత్వాలు వీడకుంటే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సూదులశంకర్, నాయకులు గుండ్లరాజు, కొలకానిస్వామి, మేకలదేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేట గ్రామంలో గురువారం అభివృద్ధి పనులు గ్రామ సర్పంచ్ ప్రారభించారు. రూ.10 లక్షల ఉపాధిహామీ నిధులతో మంజూరైన సీసీ రోడ్లను ప్రారంభించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారును సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్

నవతెలంగాణ-గణపురం

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి అద్దాలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్, డాక్టర్ అనూష, రచన, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు కలెక్టర్ సత్కారం

నవతెలంగాణ- ములుగు

అల్ ఇండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్‌లో స్టేట్ లెవెల్ విజేతలుగా నిలిచి నేషనల్‌కు ఎంపికైన కబడ్డీ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య బుధవారం సత్కరించారు. జిల్లా యువజన క్రీడా కార్యాలయం 2022-23 సంవత్సరానికి గాను గత ఆగస్టున నిర్వహించిన అల్ ఇండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్స్‌లో ములుగు జిల్లా విజేతలను ఎల్బీ స్టేడియం స్టేట్ సెలక్షన్ కు పంపారు. నేషనల్‌కు ఎంపికైన ములుగు జిల్లా నుండి మంగపేట జడ్పిహెచ్ఎస్‌కు చెందిన శ్రీరాములు, సతీష్ కుమార్, ఏటూర్ నాగారం ఐటీడీఏ ఈఈ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కే లక్ష్మీనారాయణను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వీవీఆర్ చారి, లావణ్య, కోచ్ కుమారస్వామి పాల్గొన్నారు.

గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటు కోసం అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధి చెరువులకు గిరిజన మత్స్య పారిశ్రామిక సంఘాలను ఏర్పాటు చేసేందుకు గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, పీసా మోబిలైజెర్స్ తో బుధవారం ఒక రోజు అవగాహనా సదస్సు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి తుల రవి, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ హాజరై మాట్లాడారు. గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గిరిజనుల్లో నీలి విప్లవాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గ్రామపంచాయతీల ద్వారా మత్స్య సంఘాల ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలలో ఉచిత చేప పిల్లల పంపిణీ, వలలు, తెప్పలు, శీతలీకరణ వాహనాలు, సైకిళ్ళు, సైకిల్ మోటార్లను 75 శాతం రాయితీతో అందజేయనున్నట్లు తెలిపారు. ప్రమాద బీమా కింద రూ.5 లక్షలు ప్రభుత్వమే స్వయంగా అందిస్తుందన్నారు. గ్రామాల్లో జీపీడీపీ కార్యక్రమం ద్వారా పంచాయతీ కార్యదర్శులు, పెసా మోబిలిజెర్స్ సంయుక్తంగా గిరిజనులకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. గిరిజనుల తలసరి ఆదాయం పెరిగేందుకు ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నదని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పెసా మోబిలిజెర్స్ పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

- డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం అన్నారు. బుధవారం మండలంలోని బుద్దారం, గణపురం, గాంధీనగర్, గ్రామాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల సౌకర్యం కోసం ఏర్పాటు చేస్తున్న మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయడం వల్ల విద్యార్థులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి. ఈసీ రాజు. టెక్నికల్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్. కాంట్రాక్టర్ సాంబశివుడు. పాల్గొన్నారు.

ఎంజేపీ వసతి గృహంను తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల వసతి గృహం,ప్రభుత్వ ఎస్సి బాలికల వసతి గృహంను హైదరాబాద్ పౌర సరఫరాల కమీషనర్ ఆదేశాల మేరకు భూపాలపల్లి డీసీఎస్ఓ ఎండి వాజీద్ అలీ, చిట్యాల సర్కిల్ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఎండి అబ్దుల్ రజాక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం నిల్వలను, బియ్యం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల హాజరు,భోజనం తీసుకున్న విద్యార్థుల సంఖ్యను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్‌లకు సూచించారు.

హరితహారం మొక్కలను పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్, సూరారం గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డుకిరువైపులా నాటిన హరితహారం మొక్కలను ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీఓ రమేష్ బుధవారం పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌కు పలు సూచనలుచేశారు. ప్రతి వారం మొక్కలకు నీరు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా పట్టించాలన్నారు. మొక్కల చుట్టూ పెరిగిన కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు వాచర్ల సహాయంతో తొలగించాలని, హరితహారం కార్యక్రమం కింద నాటిన ప్రతి ఒక్క మొక్క బతికి ఉండే టట్లు గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలించాలి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శోభారాణి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

బాల్య వివాహాల నిర్మూలనతోనే బాలికల సాధికారత సాధ్యమవుతుందని, బాల్య వివాహాల రహిత జిల్లాగా ములుగుకు పేరు తీసుకురావాలని, అందుకు అంగన్‌వాడీ టీచర్లు సైనికుల్లా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శోభారాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగొ సమన్వయంతో బాల్య వివాహాల నిషేధం -2006, అక్రమ దత్తత నిషేధ చట్టాలపై ఆయా మండలాల అంగన్‌వాడీ టీచర్లు, చైల్డ్ లైన్, బాలల పరిరక్షణ సభ్యులు, ఇతర డిపార్టుమెంట్స్ క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ కరోనా సమయం లో అంగన్‌వాడీ టీచర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. అక్రమ దత్తత అనేది బాలల హక్కులకు గొడ్డలిపెట్టులా మారుతున్నాయని వెల్లడించారు. బాలల హక్కులను పరిరక్షించడానికి అంకిత భావంతో పని చేయాలని సూచించారు. బాల్య వివాహానికి గురైన బాలికలు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా సామాజికంగా ఎదుగుదల విషయంలో ఎన్నో ఇబ్బందులు పడుతుండటం బాధాకరమన్నారు. ఇప్పటికీ మారుమూల గ్రామాల్లో ఇంకా బాల్యవివాహాలు జరుగుతుండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో అక్రమ దత్తత కేసులు కూడా పెరుగుతుండటం ఆలోచించాల్సిన విషయం అన్నారు. చట్టబద్ధం కాని అక్రమ దత్తతను తీసుకోవడం మూలంగా సదరు పిల్లలకు చట్టపరంగా రావాల్సిన హక్కులను కోల్పోయే ప్రమాదం ఉదన్నారు. గృహ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టి బాల్య వివాహాలు, అక్రమ దత్తత, వరకట్న వేధింపులు, కిశోర బాలికల ఎదుగుదల లాంటి కార్యక్రమాలను చేపట్టి ప్రజలను చైతన్య వంతులు చేయాలని కోరారు. జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత మాట్లాడుతూ... విలేజ్ చైల్డ్ ప్రొటక్షన్ కమిటీ(వీసీపీసీ)లను మరింత బలోపేతం చేయాలన్నారు. బాలల హక్కులను కాపాడటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. వీసీపీసీ కమిటీలు జిల్లాలో 174 ఏర్పాటు చేశామని, దీనిద్వారా బాలలపై జరుగుతున్న అన్యాయాలు, బాల్య వివాహాలు, పరిరక్షణ పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ, సీడీపీఓ హేమలత, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణవేణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, చైల్డ్‌లైన్ టీం సభ్యులు రమ్య, సుదర్శన్, జయమ్మ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ పరీక్ష విజయవంతం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా పదవ తరగతి టాలెంట్ టెస్ట్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామర కిరణ్ తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో సుమారు 500మంది విద్యార్థులు ట్యాలెంట్ టెస్ట్‌కు హాజరైనట్టు తెలిపారు. విద్యార్థుల సమస్యల పట్ల పనిచేయటమే కాకుండా విద్యార్థుల ప్రతిభను గుర్తించే విధంగా ప్రశ్నాపత్రం తయారు చేసినట్టు తెలిపారు. అనంతరం జిల్లా నోడల్ అధికారి మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే పోటీ పరీక్షలు నిర్వహించటం మంచి ఆలోచన అన్నారు. ఒక్క దిక్కు ఆన్యల్ పరీక్షలు సమీ పిస్తున్న సమయంలో ఇలాంటి పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపోయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి రాజు, జిల్లా నాయకులు విజయ్, కార్తిక్, అంజి, మహేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు

- తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ- తాడ్వాయి

క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం 'బొల్లెపల్లి పూర్వీకుల జ్ఞాపకార్థం' వాలీబాల్ టోర్నమెంట్ స్థానిక సర్పంచ్ ఊకే మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 24 25చ 26 తేదీలలో నిర్వహించనున్న సందర్భంగా, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓడినవారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక పునరుత్తేజానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుండి చదువుతో పాటు క్రీడలు మిళితం చేస్తేనే విద్యార్థులను మానసికంగా శారీరకంగా ధఢంగా తయారవుతారన్నారు. క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడాకారులకు ప్రోత్సాహన్ని అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని అన్నారు. క్రీడల వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నవయుగ యూత్ అధ్యక్షులు పూణెం నాగేశ్, చేల ప్రదీప్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు చెల్లింపుల్లో మహిళలు స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లింపులు చేస్తున్న మహిళలు తీరు స్ఫూర్తిదాయకమని ఎస్బిఐ మేనేజర్ ధర్మరాజు అన్నారు. బుధవారం ఎస్బిఐ బ్యాంకు మహా లాగిన్ డే సందర్భంగా వెలుగు మండల సమైఖ్య ఏపీఎం రవివర్మను బ్యాంకు మేనేజర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మహిళలకు సూచించారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు తమ వ్యాపార విస్తరణ, వివిధ రకాల ఆదాయ మార్గాల కొరకు బ్యాంకు ఎప్పుడు హితోదికంగా ముందుంటుందని అన్నారు. బ్యాంకు పరిధి స్వయం సహాయక సంఘాలు 100శాతం రుణాలను తిరిగి చెల్లింపులు చేస్తున్నాయని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి వివో ఏలు లు మహిపాల్, శంకర్, పావని, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్‌లో మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృతసాయి సమావేశంలో గోవిందు నాయక్ మాట్లాడారు. మండలంలో పోడు భూముల విషయంలో గిరిజనులు, గిరిజనేతరులు పట్టాలు ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ సహకారంతో మంత్రి దయాకర్ రావు, మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. గుండ్లవాగు ప్రాజెక్టుభూములు కోల్పోయిన రైతులకు పరిహారం కోసం ఎమ్మెల్సీ, రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లె రాజేశ్వర్ రెడ్డిని తీసుకొచ్చి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. చల్వాయి గ్రామం వద్ద పోలీస్ ఫిఫ్త్ బెటాలియన్ క్యాంపు ఏర్పాటు, డబల్ బెడ్ రూమ్ విషయంలో ఇల్లు లేని వారికి రూ.3లక్షల కేటాయింపు కింద మండలానికి ఎక్కువ శాతం నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి సిసి రోడ్ల నిమిత్తం రూ.4కోట్ల10లక్షలు మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే సీతక్క రెండు సార్లు గెలిచి కూడా ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోగా అభివద్ధి పనులను చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. పాదయాత్రల పేరిట ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నారని అన్నారు. మండలంలోని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ములుగు జిల్లాలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట రైతు సమన్వాయ సమితి అధ్యక్షులు పెన్నింటి మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్,అధికార ప్రతినిధి భూరేటి మధుసూదన్ రెడ్డి, గోవిందరావుపేట సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధీరాజ్ ఉట్ల, ఎంపీటీసీలు గోవిందరావుపేట వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న లక్ష్మరెడ్డి రామచందర్, శ్రీనివాసరావు, సర్పంచ్ల ఫోరం గోవిందరావుపేట అధ్యక్షులు మోహన్ రాథోడ్, ఉప సర్పంచ్ అల్లం నేని హనుమంతురావు, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

బోరు బావి మోటర్ ఏర్పాటు

నవతెలంగాణ-గణపురం

మండలం లోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర సహిత అభ యాంజనేయ స్వామి అలయంలో తాగునీటి సౌకర్యార్థం బుధవారం కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సొంత ఖర్చులతో బోర్ వేయించి మోటారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్‌రెడ్డి బోరు తవ్వకం పనులు ప్రారంభించారు. దీంతో సందర్శకులకు నీటి సమస్య తీరిపోవడంతో జీఎస్ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ మొలుగూరి రాజు, ఏడెల్లి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరమల్ల సంపత్ రెడ్డి, ఒద్దుల రాంరెడ్డి, పున్నం రఘుపతి రెడ్డి, సదానందం పాల్గొన్నారు.

బాధితులు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రావాలి

- ఎస్సై కొప్పుల తిరుపతి

నవాతెలంగాణ-వెంకటాపురం

బాధితులు నేరుగా పోలిస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు చేసుకోవాలని ఎస్సై కొప్పుల తిరుపతి సూచించారు. వెంకటాపురం ఎస్సైగా ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎక్కడ విధులు నిర్వహించినా తిరుపతి పదోన్నతిపై సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఆసిఫాబాద్ బదిలీపై వెళ్లారు. వాజేడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కొప్పుల తిరుపతిరావును వెంకటాపురం బదిలీ చేశారు. ఆయన ఈరోజు బాధ్యతలు చేపట్టారు.

పది టేబుల్స్ బహూకరన

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం లోని మాన్ సింగ్ తండా గ్రామంలోని ప్రభుత్వ డిఎన్టి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూర్చోవడానికి అవసరమైన 8 టేబుల్స్, 2 రౌండ్ టేబుల్స్ లను కొడిశలకుంట గ్రామానికి చెందిన ఓరుగంటి భూపతి రెడ్డి, భోంపెల్లి సంపత్ రావు బుధవారం పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశంలో దాతలను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పింగిలి స్వప్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, గ్రామయువత, గ్రామంలోని ఉద్యోగస్తులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లాలూ నాయక్, స్థానిక సర్పంచ్ మంజుల యాకుబ్, ఎస్ఎంసి చైర్మన్ సేత్రం, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు కే స్వప్న, జి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక కిట్స్ పంపిణీ

నవతెలంగాడ-గోవిందరావుపేట

మండలంలోని లక్ష్మీపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు బుధవారం ప్రభుత్వం అందించిన ప్రత్యేక కిట్స్ ను పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ సౌకర్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ఫలితాలను సాధించి పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రతిష్టలను తెచ్చి పెట్టాలని సూచించారు. ఈ విద్య సంవత్సరం లో నూటికి నూరు శాతం 10/10జీపీతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో శ్రమిస్తున్నారని అందుకు తగ్గట్టుగా విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉత్తమంగా రాణించాలని సూచించారు.

కార్మికున్ని డిస్మిస్ చేసినందుకు నిరసన

నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓ సి త్రీ ప్రాజెక్టు అండర్ గ్రౌండ్ లో జరిగిన ప్రమాదానికి మైనింగ్ ఉద్యోగులను బాధ్యులను చేస్తూ ప్రకాష్ అనే మైనింగ్ ఉద్యోగిని డిస్మిస్ చేసినందుకు నిరసనగా బుధవారం సింగరేణి ఓసి త్రీ లో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మైనింగ్ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాన్ని ఉదతం చేస్తామన్నారు. నేడు జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని కార్మికులందరూ విజయవంతం చేయాలన్నారు. ప్రమాదం జరిగిన సంఘటనకు మైనింగ్ ఉద్యోగులను బాధ్యులను చేయడం సరికాదన్నారు. ఉద్యోగులను డిస్మిస్ చేయడం మానుకోవాలని కోరారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్ర జయప్రదం చేయాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జోడో యాత్రను విజయవంతం చేయాలని భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర జరుగుతుందని ప్రతి గ్రామంలో ఈ పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. పాదయాత్రను ప్రతి ఒక్క కార్యకర్త విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దూడపాక శంకర్, మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, కో ఆప్షన్ చోటేమియా, నాయకులు ముత్యాల రాజయ్య కన్నెబోయిన కుమారస్వామి, కావాటి రవీందర్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు

విజయవంతం చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-రేగొండ

భూపాలపల్లి నియోజకవర్గంలో ఈనెల 21, 22 తేదీలలో కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టే హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం రేగొండ మండల అధ్యక్షుడు ఇప్ప కాయల నరసయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గూటోజు కిష్టయ్య, కోలిపాక సాంబయ్య,మేకల రవికుమార్, గండి తిరుపతి, మేకల బిక్షపతి,చంద్రమౌళి, కనుకం రమేష్, పత్తి తిరుపతి, ఓం ప్రకాష్, శంకరయ్య, ఏనుగు రవీందర్, సదానందం, భూసాని రవీందర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-చిట్యాల

మండలస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చిట్యాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రథమ ద్వితీయ కన్సోలేషన్ బహుమతులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఈ పోటీల్లో డి నాని (టీఎస్ఎంఎస్-చిట్యాల), ఎన్. దీపిక (జెడ్పీహెచ్ఎస్-చల్లగరిగ) ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారన్నారు. ఎస్ సంజయ్ (జెడ్పీహెచ్ఎస్-చిట్యాల) కన్సోలేషన్ బహుమతులు పొందారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందిస్తూ సైన్స్ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సైన్స్ ఫోరం బాధ్యులు జి విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి రాజమౌళి, సైన్స్ ఉపాధ్యాయులు డి నాగేశ్వరరావు, ఏ శ్రీదేవి స్వాతి, దివ్యరాణి, సిరివెన్నెల, లక్ష్మి సదయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ద్వారానే నిరుపేదలకు చేయూత : ఎర్రబెల్లి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సీఎంఆర్ఎఫ్ నిధి ద్వారానే నిరుపేదలకు ఆర్థిక చేయూత అని మంత్రి దయాకర్‌రావు అన్నారు. గ్రేటర్ 55వ డివిజన్ కొమటిపల్లికి చెందిన సమీరాబేగంకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1లక్ష చెక్కును వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో మంత్రి దయాకర్‌రావు బాధితురాలి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లుయాదవ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





బిక్షపతి పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మూడవడివిజన్ మాజీ కార్పొరేటర్ వీర బిక్షపతి సతీమణి పరిమళ ఇటీవల మృతి చెందగా బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరిరమేష్‌లు బిక్షపతిని పరామర్శించారు. పైడిపల్లిలోని బిక్షపతినివాసానికి వెళ్లిన మంత్రి, ఎమ్మెల్యే ముందుగా పరిమళ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పరిమళ మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

రెండు వాహనాలు ఢీ

నలుగురు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు

మరో ఉపాధ్యాయురాలు మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేయూ పోలీసు స్టేషన్ పరిధి ముచ్చర్ల నాగారం శివారు ఔటర్ రింగు రోడ్డుపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ఉపాధ్యాయులు గాయపడగా మరో ఉపాధ్యాయురాలు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కేయూ ఇన్‌స్పెక్టర్ దయాకర్ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం హన్మకొండ గోపాలపురం డబ్బాలకు చెందిన చాప బాబుదొర, మానుపాటి రమేష్‌బాబు, చాప లక్ష్మి, నాలి జయమ్మ, బిజిలి విజయ ములుగు జిల్లా పస్రా మండలంలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. బుధవారం వారంతా ఓ కారులో హన్మకొండ నుంచి ములుగు జిల్లా పస్రా మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విధుల నిర్వహణకు వెళుతున్నారు. ఈక్రమంలో మార్గమధ్యలో ముచ్చర్ల నాగారం శివారు ఔటర్ రింగు రోడ్డుపై వీరు ప్రయాణిస్తున్న కారును బొలేరో వాహనం వేగంగా ఢీకొంది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని గార్డియన్ ఆసుపత్రికి తరలించగా అందులో పస్రా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న నాలి జయమ్మ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ దయాకర్ తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు. మృతురాలు తోటిఉపాధ్యాయుడు చావ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కేయూ ఇన్‌స్పెక్టర్ దయాకర్ తెలిపారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండనందు గల మెట్టుగుట్టపై మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 9 రోజులపాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవ ఏర్పాట్లను బుధవారం సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ.బారి పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మడికొండ సీఐ గుజ్జెటి వేణు, ఎస్ఐలు నరసింహారావు, దివ్య, ఈవో శేషు భారతి, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్ కుమార్, ధర్మకర్తలు చింతకుంట్ల భూపాల్ రెడ్డి, నార్లగిరి కుమార్, బుర్ర సంధ్యారాణి, సోషల్ మీడియా ఇంచార్జి నర్మేటి బిక్షపతి, దండిగాం రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు భీమా భరోసా

నవతెలంగాణ-దామెర

దామెర బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ భరోసాగా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త నల్ల బిక్షపతి ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా పార్టీ ప్రమాదబీమా నుండి మంజూరైన రూ.2 లక్షలచెక్కును ఎమ్మెల్యే నివాసంలో బిక్షపతి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతీ సభ్యుని కుటుంబానికి నేనున్నానంటూ సీఎం కేసీఆర్ భరోసా నిలిచి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్నారని దీని వల్ల కార్యకర్తల కుటుంబాలకు కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు. పార్టీకోసం కష్టపడే ప్రతికార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుం టానని అన్నారు.

రైల్వేపెన్షనర్స్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట

సౌత్ సెంట్రల్ రైల్వే పెన్షన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వేపెన్షనర్స్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అసోసియేషన్ సభ్యులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా తోడుంటానని, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అందరికీ ఆదర్శంగా నిలవాలని, కాజీపేట పట్టణం అభివద్ధిలో అందరి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ అధ్యక్షులు సంగమయ్య, సెక్రటరీ కెవి.రావు, ట్రెజరర్ ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎస్.రాములు, ఐలయ్య,వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ ఎండి జహంగీర్, అసిస్టెంట్ సెక్రెటరీ సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మికులు ఆర్థికంగా ఎదగాలి

జిల్లా మత్స్యశాఖ అధికారి విజయభారతి

నవతెలంగాణ-శాయంపేట

మత్స్యకార్మికులు చేపలపెంపకంలో మెలకువలు పాటిస్తూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా మత్స్యశాఖ అధికారి విజయభారతి అన్నారు. మత్స్య కార్మికులకు నాబార్డ్ సహకారంతో సహాయసోషల్‌సర్వీస్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని గట్లకానీపర్తి, కొత్తగట్టు సింగారం, గోవిందా పూర్, కొప్పుల, శాయంపేట గ్రామాల నుండి 25 మంది మత్స్యకార్మికులను చేపలపెంపకం, ఉత్పాదకత పెంపకం గురించి అవగాహన కల్పించడానికి కాకినాడలోని సెంటర్ ఫర్ ఫిషరీస్ ఎడ్యుకేషన్‌లో మూడురోజుల శిక్షణ శిబిరానికి బుధవారం తరలి వెళ్లారు. ఈ విజ్ఞాన యాత్రను జిల్లా మత్స్య శాఖ అధికారి విజయ భారతి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. చేపల పెంపకంలో మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులతో ఆర్థిక పురోగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయ్ కుమార్, మత్స్య కార్మికులు బైరి శ్రీను, పెండ్యాల సదానందం, పల్లెబోయిన బుచ్చి బాబు, రామన్న, దానబోయిన రవీం దర్, నర్ర రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో నరేందర్ గెలుపు ఖాయం : ఎర్రబెల్లి

ఓసిటీ గ్రౌండ్‌లో ఆకట్టుకున్న ఫోటో ఎగ్జిబిషన్

అట్టహాసంగా ప్రారంభమైన కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి మరోసారి నన్నపునేని నరేందర్ గెలుపు ఖాయమని, తనపూర్తి మద్దతు నరేందర్‌కే ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ సిటీలో సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకలను బుధవారం మంత్రి దయాకర్‌రావు ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను సైతం ఫణంగాపెట్టి తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తూ దేశానికే తెలంగాణను ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నారన్నారు.

తూర్పు ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో తూర్పు నియోజకవర్గాన్ని రూ.3,700 కోట్లతో అభివద్ధి చేసినట్లు తెలిపారు. తెలంగాణలో జరిగిన అభివద్ధి దేశవ్యాప్తంగా జరగాలని ముందుకు వెళుతున్న కేసీఆర్‌కు మనమందరం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు కేసిఆర్ ఉద్యమం నాటి నుండి నేటి వరకు జరిగిన పరిమాణాలను ఫోటోఎగ్జిబిషన్ రూపంలో రూపొందించిన పటాలను మంత్రి దయాకర్ రావు తో పాటు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, నగర మేయర్ గుండు సుధారాణి తదితరులు వీక్షించారు.

కార్యక్రమంలో కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో అధికారుల విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-మట్టెవాడ

లింగనిర్ధారణ పరీక్షలు చేసిన, చట్టాన్ని వ్యతిరేకించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్‌లో పైన కఠిన చర్యలు ఉంటాయని హనుమకొండ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్, వైద్యఆరోగ్యశాఖ అధికారి సూచన మేరకు ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యాకుబ్ పాష ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలోని టార్గెట్ డయాగ్నస్టిక్స్, ఉదయ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గ్లోబల్ డయాగ్నస్టిక్స్ ,సిగ్మా హాస్పిటల్‌లోని స్కానింగ్ కేంద్రాలపై తనిఖీలను నిర్వహించారు. ఈ తనికెల్లో పత్రాలను పరిశీలించి నెలలో ఎంతమంది గర్భిణీ లకు స్కానింగ్‌చేశారో వారి వివరాలను రికార్డుల్లో ప రిశీలించారు. ఈ సందర్భంగా యాకుబ్‌పాషా మా ట్లాడుతూ గర్భిణీలకు స్కానింగ్ చేసే సమయంలో అనుమతించిన వైద్యులు మాత్రమే ఉండాలని గర్భంలోని బిడ్డ లింగ నిర్ధారణ చేస్తే చర్యలు ఉంటాయనీ అన్నారు. ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ చేసిన, రికార్డులను సరియైన విధంగా మైంటైన్ చేయకున్నా చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని అదే విధంగా అటువంటి స్కానింగ్ సెంటర్‌లను మూసి వేయడం జరుగుతుందని డాక్టర్ యాకూబ్ పాషా పేర్కొన్నారు. అంతే కాకుండా గర్భిణీలకు స్కానింగ్ చేస్తున్న సమయంలో అనుమ తించిన డాక్టర్లు మాత్రమే చేయాలని ఎంతమంది గర్భిణీలకు స్కానింగ్ పరీక్షలు జరపడం జరిగిందో అట్టి వివరాలు ఫారం ఎఫ్ లో పొందుపరిచి అదే రోజు ఆన్లైన్ చేసి ప్రతి నెల 5లోపు డిఎంహెచ్ఓ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

స్కానింగ్ సెంటర్లు ఖచ్చితంగా లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం, ఫిర్యాదుల కొరకు104,1098, 100 టోల్‌ఫ్రీ నెంబర్ కలిగి ఉన్న బోర్డులను స్కానింగ్ రూమ్‌లో, విజిటర్‌కూర్చునే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని, పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని ఎవరైనా అడిగినట్లయితే వారి వివరాలను, మధ్యవర్తులు ఎవరైనా సంప్రదిస్తే వారి వివరాలను జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయానికి తెలియచే యాలని ఆయన పేర్కొన్నారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వేముల అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, టి. మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి గ్రంథావిష్కరణ సిగ్గు చేటు : మంద సంపత్

నవతెలంగాణ-హనుమకొండ

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మనుస్మృతిని వ్యతిరేకిస్తూ బుధవారం హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశ ప్రజల విచ్ఛిన్నానికి ఉపయోగపడే మనుస్మృతిని వ్యతిరేకించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శిమందసంపదత్ హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో మార్పు చేయాలనే కుట్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వారి మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో ప్రజలందరికీ ఇబ్బందులు కలిగించే మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొస్తూ ఈరోజు ప్రవేశపెట్టడం అనేది భారత రాజ్యాంగాన్ని ముమ్మాటికి రద్దు చేయడమే అని అన్నారు. అంతే కాకుండా ఎనిమిదేళ్లలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళితులపై, అత్యాచారాలు, దాడులు, కుల, దురహంకార హత్యలు, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు అనేకం జరుగుతూనే ఉన్నాయన్నారు. అంబేద్కర్ భావాలు కలిగిన వారు సమాజం పట్ల శాస్త్రీయమైన ఆలోచన కలిగిన వారిని విద్యావంతులని మేధావులని భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ గారి విగ్రహాలని కూల్చివేయడం లాంటిఅనేక అసంఘాకిక కార్యక్రమాలు చేస్తున్న పట్టించుకోవడంలేదని అలాగే భారత రాజ్యాంగం అమల్లో ఉంటేనే భారత రాజ్యాంగాన్ని కాపాడితేనే అన్ని కులాలకి మతాలకి వర్గాలకు సంబంధించిన ప్రజలందరూ స్వేచ్ఛగా సమానంగా జీవిస్తారని అన్నారు.

ఎప్పుడో పూర్వకాలపు మన ధర్మ శాస్త్రాలు రెండు వేల పైచిలుకు ఉన్న శ్లోకాలు ముందుకు తీసుకురావడం ప్రజల మధ్య చీలిక తీసుకురావడం కోసం విభజించి ప్రజల్ని వేరువేరుగా కులాలుగా, మతాలుగా చూడడం వల్ల ప్రజల ఐక్యత అభివృద్ధికి విఘాతం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కనకం కావ్యశ్రీ,హర్షం రామ్‌కి, శోభ, విజయ్, మధుకర్, చందర్, తదితరులు కేవీపీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బోరుపనులకు సత్వర మరమ్మతులు

'నవతెలంగాణ'కు స్పందన

హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

'నవతెలంగాణ' దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

బోర్లు రిపేరు చేయండి బాబాయ్ అనే కథనంపై నవతెలంగాణ దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి కార్పొరేషన్ అధికారు లలు స్పందించారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం శివాజీనగర్‌లో బోర్ పనిచేయడం లేదని కాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. దీంతో సంబంధిత కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పాపుశెట్టి శ్రీధర్, డివిజన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్‌లు స్పందించారు. అనంతరం వర్క్ ఇన్‌స్పెక్టర్ తోట సురెందర్‌ను పురమాయించి శివాజీనగర్ కాలనీలో పనిచేయని బోరుకు మరమ్మతులు చేపట్టి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నారు. దీంతో బోర్ మరమ్మతు పనులకు సహకరించిన నవతెలంగాణ దినపత్రికకు, కార్పొరేటర్ శివకుమార్‌కు, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, ఏఈ హరి కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ తోట సురెందర్‌లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరానికి కృషి

HAPPY BIRTHDAY KCR sir

నవతెలంగాణ-మట్టెవాడ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు టిఎన్ జిఓఎస్ నాయకులకు హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కెసిఆర్ పుట్టిన రోజు వేడుకల ప్రారంభోత్సవానికి బుధవారం ఓ సిటీ మైదానానికి విచ్చేసిన సందర్భంగా టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గజ్జల రామకిషన్, గాజె వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి టిఎన్జీవో డైరీని బహుకరించి ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉద్యమంలో టీఎన్జీవోస్ ఉద్యోగులపాత్ర ఎంతో కీలకమైనదని వారిసేవలను ఎప్పటికి మరిచిపోమన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, హరి రమాదేవి, టిఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు హేమా నాయక్ ,కోశాధికారి పాలకుర్తి సదానందం ఉపాధ్యక్షులు గద్దల రాజు, మురళీధర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు రామకష్ణ, రజిత ,సునీత నాయర్, నర్సంపేట అధ్యక్ష కార్యదర్శులు సురేష్ రెడ్డి సత్యనారాయణ యూనిట్ అధ్యక్షులు రవికుమార్ కార్యదర్శి రవీందర్, వెటర్నరీ ఫోరం కార్యదర్శి సతీష్,ఐసిడిఎస్ ఫోరం అధ్యక్షురాలు రాజేశ్వరి, జిల్లా నాయకులు వంశీ చిరంజీవి నాగేశ్వరరావు, ఉపేందర్, కిషన్ నాయక్, భాస్కర్, కుమార్ క్రాంతి, ప్రశాంత్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రసాద్ కార్యదర్శి సాంబయ్య కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకేసి రాజేష్, కార్యదర్శి గజ్జల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు : డీఈవో

నవతెలంగాణ-హనుమకొండ

జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 27ను పురస్కరించుకొని కాకతీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం, తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి హైదరాబాద్, జిల్లా విద్యాశాఖ హనుమకొండ సంయుక్తంగా పాఠశాల విద్యార్థులకు సైన్స్ క్విజ్,పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు డీఈవో డాక్టర్ మహమ్మద్ అబ్దుల్‌హై తెలిపారు.జిల్లాలోని వివిధ యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ పోటీలలో పాల్గొనడానికై వారి పాఠశాలల నుండి క్విజ్ పోటీ కోసం ముగ్గురు విద్యార్థులతో కూడిన బృందాన్ని, పోస్టర్ మేకింగ్ కోసం ఒక విద్యార్థిని పంపవలసి ఉంటుందన్నారు.పోటీల్లో పాల్గొనే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 9849877578, 9440600037 నెంబర్లకు ఫోన్ చేసి తమ పాఠశాలలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలు ఈనెల తేది 21 నుండి 24 మధ్య ఎప్పుడు, ఎక్కడ నిర్వహించేది రిజిస్ట్రేషన్ అనంతరం తెలియజేస్తామని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామిని సంప్రదించాలని కోరారు.

సఖి వన్‌స్టాప్ సెంటర్‌పై అవగాహన

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రహమత్ నగర్ నందు ఐవో శ్రీదేవి ఆధ్వర్యంలో సఖి సెంటర్ ముఖ్య ఉద్దేశాలు అందించు సేవల పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సఖి సిబ్బంది హరిత, వినీల పాల్గొని మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నిర్వహింప బడుతుందని, ఐదు రకాల సేవలు గురించి వివరిస్తూ కౌన్సిలింగ్, వైద్య, న్యాయ, పోలీస్, తాత్కాలిక వసతిరకాల సేవలుబాధితురాలికి అండగా ఉంటాయన్నారు. గృహహింస వరకట్న వేధింపులు పనిలో వేధింపులు లైంగిక హింస ఉన్నట్లయితే సఖి సెంటర్ వద్దకు వచ్చి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు. 181 అనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తక్షణ సహాయం సలహా కౌన్సిలింగ్ రక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్, వివోలు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక, గోపనపల్లి, చౌటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జయహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో జయహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు.

అనంతరం ఫౌండేషన్ సభ్యుడు, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు భూక్య రాములు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యా యులు ప్రేమ్ ప్రసాద్‌రావు, లింగమూర్తి, లింగారెడ్డి, ఉపాధ్యాయులు విశ్వనాథం, కుమారస్వామి, అబ్దుల్ గఫార్, శ్రీనివాస్, ఫరీద్, హరీష్, శ్రీను, బి క్షపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ 1. శ్రీమతి ముత్యాల విజయ W/o. Late వీరస్వామి, 2. శ్రీ ముత్యాల నిఖిల్ S/o. Late వీరస్వామి, 3. శ్రీ ముత్యాల వినీత్ S/o. Late వీరస్వామి, R/o. H.No. 4-1-11, కొత్తూర్ జెండా, హన్మకొండ గార్లకి కొత్తూర్‌జెండా, హన్మకొండ పట్టణం మరియు జిల్లా పరిధిలో గల ఇంటి.నెం.4-1-11, విస్తీర్ణం 66.70 చ॥గజములు గల ఆస్తిపై సర్వహక్కులు హక్కు విడుదల (Relinquishment of Joint Rights) దస్తావేజు నెం. 29256/2021 ద్వారా పొందియున్నారు, మరియు ఇట్టి ఆస్తిపై Tata Capital Housing Finance Ltd., Warangal నుండి ఋణము పొందదలిచారు. కావున ఎవరికైనా ఇట్టి ఆస్తిపై ఎటువంటి అభ్యంతరములు ఉన్న క్రింది అడ్రస్‌లో 7(ఏడు) రోజులలో తెలియజేయగలరు లేనిచో అభ్యంతరములు లేవని భావించబడును.

THALLAPALLY SAYANNA
ADVOCATE
H.No. 2-11-297, Vidyaranyapur
Hanamkonda, Cell:9440536898

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ గోపగాని రాజ్‌కుమార్, S/o. శంకర్, R/o. H.No. 2-57/168, ఆదర్శనగర్, స్తంభంపల్లి గ్రామం, ఖిలా వరంగల్ మండలం, వరంగల్ జిల్లాకి చెందినవారు. వీరు స్తంభంపల్లి గ్రామం, ఖిలా వరంగల్ మండలం, వరంగల్ జిల్లా పరిధిలో గల ఇంటి.నెం. 66-4-45/1/A/1, సర్వే.నెం.376/E (పాతది) 376/E/2 (కొత్తది), విస్తీర్ణం 260.00 చ॥గజములు గల ఆస్తిపై సర్వహక్కులు విక్రయ (Sale Deed) దస్తావేజు నెం. 9838/2022 ద్వారా పొందియున్నారు మరియు ఇట్టి ఆస్తిపై Tata Capital Housing Finance Ltd., Warangal Brancgh నుండి ఋణము పొందదలిచారు. కావున ఎవరికైనా ఇట్టి ఆస్తిపై ఎటువంటి అభ్యంతరములు ఉన్న క్రింది అడ్రస్‌లో 7(ఏడు) రోజులలో తెలియజేయగలరు లేనిచో అభ్యంతరములు లేవని భావించబడును.

THALLAPALLY SAYANNA
ADVOCATE
H.No. 2-11-297, Vidyaranyapur
Hanamkonda, Cell:9440536898

PUBLIC NOTICE

The General Public is hereby Informed that our client M/s. Shriram Finance Limited, Chikkadpally Branch, Hyderabad is dealing with financing business. In the course of business, Sri Bairi Narsimhulu, S/o. Ramaswamy, aged about 60 years, Occupation: Employee, R/o. Pembarthi Village, Jangaon Mandal and District, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:

All that the House bearing No.3-100/1, on Open Plot in Survey No.459/A, admeasuring an area of 479.00 square yards or its equivalent to 400.44 square meters, Situated at Pembarthi Village and Grampanchayat, Jangaon Mandal and District and bounded by:-
North : 18" Feet Wide Road, South : 15" Feet Wide Road, East: Open Place of Burri Yellaiah, West : Open Place of Vendor, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile No.9963874156

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL PRINCIPAL DISTRICT JUDGE AT MAHABUBABAD.
MATOP NO. 124/2022

Between:
Gara Vijayalaxmi and others
...Claim Petitioner
And
Vuduthaneni Adarsh and another
...Respondents

To
Vuduthaneni Adarsh, S/o Narsimha Rao, Age: Adult, R/o Flat No. 32, Sri Lalitha Arcade, Sriram Nagar, Hyderabad.

NOTICE

Take notice that the petitioners in the above O.P. filed claim petition for compensation on account of death of husband petitioner no.1 and father of other petitioners in a Motor Accident and your name has cited as Respondent no. 1 and the said matter stands posted on 10-03-2023.

Hence you are hereby called upon to appear before the above court on 10-03-2023 by 10:30 A.M. either in person or through a pleader, in case of failing the matter will be determined in your absence.

// BY ORDER OF THE COURT //

B.ANAND KUMAR
ADVOCATE
MAHABUBABAD-506101, (District)
TELANGANA STATE
Cell No. 94402 41819

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.NO. 710 OF 2021

BETWEEN:
Ms. Ch. Shalini & Another,
...Plaintiffs
AND
Smt. Vijaya & others,
....Defendants

NOTICE

To,
1. Smt. Viajya W/o Late Krishna, Aged 60 years, Occ: Housewife,
2. Ch. Kishore S/o Late .Krishna, Aged 30 years, Occ: Private Job,
3. Kavitha D/o Late. Krishna, Aged 26 years, Occ: Private Job, 1, 2 & 3 All are R/o. H.No. Sai Arcade, first floor, # 1-8-524,Balasmudram, Hanamakonda, Warangal,

Whereas the Plaintiffs filed above suit for partition and separate possession against the Defendants over the suit schedule property and same was decreed in of suit land. The above case in O.S. No. 710 of 2021 is posted on 02-03-2023 at 10:30 AM., for your appearance is required. On the said date and in above said Court you have to appear either in person or through Advocate if you fail to appear before above said court in any reasons the suit shall be decided on merits.

//BY ORDER OF THE COURT//

M.GOVARDHAN,
G. Nagshetty,
Md. Adil,
M. Devi,
G. Rakesh,
Advocates,
Sangareddy.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT WARANGAL
O.P.No. 717 OF 2022

Between:
Mohd. Ameer Pasha (being minor rep. by his next friend and natural mother Rasheeda Begum)
..Petitioner
Uday Education Association rep. by its V. Deepak Kumar And others.
...Respondents

NOTICE

To
Katkuri Rajesh, S/o. Bixapathi, Age: 32 years, Occu: Driver of School Van bearing No. AP 36 W 7437, R/o. H.No. 1-51, Gopalpuram, Hanumakonda, Permanent addressee, K. Rajesh, S/o.Bixapathi, R/o.H.No.5-81/1/B, Elkathurthy, Hanumakonda District.
Respondent No.3

Whereas the above name petitioner has filed original petition against you the above addressee being the driver of crime vehicle bearing Reg. No. AP36W 7437 driven by you on 06-10-2010 at Gopalapur Crossroad and thereby caused the accident. The above MVOP No. 717 of 2022 stands posted for your appearance before the above said Hon'ble Court on 24-02-2023.

Now, therefore, you the above addressee are hereby informed to appear before the Motor Accident Claims Tribunal (Principal District Judge) at Warangal on 24-02-2023 at 10.30 am., either in person or through pleader to represent the case, lest the matter should be heard Exparte.

//BY ORDER OF THE COURT//

Dt:15-02-2023. **Sd/-S.GANAPATHI**
Advocate for Petitioner

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL
O.S.NO 1313 OF 2022

Between:-
1) Arra Kumaraswamy
2) Arra Sukumar
3) Arra Kathyayani ...Plaintiffs
And
1) The Superintendent of M.G.M, Hospital, Warangal District.
2) The State of Telangana rep by the District Collector Warangal (Urban) District.
3) To Whom so ever it may concern
...Defendants

NOTICE

TO
D3) To-Whom-so-ever it may concern.

Whereas above named plaintiffs filed above suit for declaration that they are the legal heirs of LATE Smt.Y. Sukumala, W/o Kumaraswmy, resident of, Papaiahpet, Near Kunti Bhadraiah, Warangal Urban District. The above suit is posted to **31-03-2023**, for filing objection if any with regard to the relief sought by the plaintiffs.

Therefore, it is hereby informed that if anybody has any objections, or claims, in the above subject matter, may appear in person or through an advocate and file their written objections if any, before the above court on **31-03-2023 at 10.30 A.M.** otherwise the matter will be decided as per law.

**// BY ORDER OF THE COURT **

CH.CHIDAMBARNATH
DASARI VENKATESH
ADVOCATES-WARANGAL
SRI SHIVANANDA LAHARI
H.NO.11-23-2175,
GANESH NAGAR
TEACHER'S COLONY
DESAIPET ROAD, WARANGAL





ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2022-23 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ప్రయోగ (ప్రాక్టికల్స్) పరీక్షలు జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సరంలో 78 మంది, ద్వితీయ సంవత్సరంలో 53 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరి శ్రీనివాస్ ఒక ప్రకటన తెలిపారు. ప్రథమం జనరల్ విభాగంలో 473 మంది విద్యార్థులకు 465, ఒకేషనల్ విభాగంలో 506 విద్యార్థులకు 436 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 403 మంది విద్యార్థులకు 396, ఒకేషనల్ విభాగంలో 450 మంది విద్యార్థులకు 404 మంది విద్యార్థులు హాజరైనట్లు బైరి శ్రీనివాస్ తెలిపారు.

ఎమ్మెల్సీని కలిసిన వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదుర్ మండల వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ నూతనంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్గా ఎన్నికైన ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ని కలిసి బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్గా కేసీఆర్ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాప్రాంత అభివృదికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యుడు కొల బిక్షం, నాయకులు, పెరుమాండ్ల శ్రీధర్, తాళ్ల ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-గార్ల

గ్రామాలలో అంతర్గత రోడ్లను ప్రజల సౌకర్యార్థం నిర్మించడమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోత్ బిందులు అన్నారు. మండలంలోని మర్రిగూడెం పంచాయతీ పరిధిలోని పూసల తండా, మూడ్ తండా, రాంపురం పంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, సర్పంచ్లు భూక్య బుజ్జి, గుగులోత్ తారాబాయిలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి పంచాయతీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించి త్వరితగతిన రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్,వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, ఉప సర్పంచ్ లు యడవల్లి నవత, భారతీ, బిఆర్ ఎస్ నాయకులు జి.లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

పండ్లు పంపిణీ...

గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు సేవాలాల్ మహరాజ్ను ఆదర్శంగా తీసుకోవాలని బిఎస్పి పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ అన్నారు. శ్రీ సంతు సేవాలాల్ మహరాజ్ 284 వ జయంతి ఉత్సవాలను బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అంజనాపురం గ్రామంలో భోగో బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకుపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, నాయకులు ఐ.కిరణ్ కుమార్, ప్రశాంత్, జీవన్, రాంకుమార్, సిహెచ్. శ్రీనివాసరావు, జ్ఞాన సుందరం,శ్రీ రాములు ఉన్నారు. సంజీవ్ నాయక్ యువ సైన్యం మండల అధ్యక్షుడు గుగులోత్ సాయి కుమార్ ఆధ్వర్యంలో సేవలాల్ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ అస్పత్రిలో బుధవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ టి రాజేష్ , నాయకులు శివాజీ,ఈశ్వర్, శ్రీను, పాషా పాల్గొన్నారు.

సేవలాల్ను ఆదర్శంగా తీసుకోవాలి...



బంజరాలకు మార్గదర్శకంగా నిలిచిన సేవాలాల్ మహారాజు జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అం గోత్ బిందులు అన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను స్థానిక బస్టేషను ఆవరణంలో బుధవారం గిరిజన సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి భోగో భండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ చరిత్రను ప్రతి గిరిజనుడు తెలుసు కోవాల్సిన అవశ్యకత ఉంద అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,ఎంపిటీసిలు అజ్మీర బస్సీలాల్, బి.మోతీలాల్, యం.జ్యోతి, బి.బుజ్జి, బి.రాంబాయి, బి.భారతీ,సక్రు,శీలం శెట్టి రమేష్,కో-అప్షన్ సభ్యులు ఖదీర్,తహాశీల్దారు ఈ.రాము,ఎంఇవో బి.పూల్ చందు,బిఆర్ ఎస్ నాయ కులు జి.లక్ష్మణ్ నాయక్, పి.రాధాకృష్ణ, నరసింహ, హరిసింగ్, హరిలాల్, శంకర్, బాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఆలయ ముఖద్వారం ప్రారంభం..

మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయం అని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోత్ బిందులు అన్నారు.నూతనంగా నిర్మించిన శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ ముఖద్వారాన్ని(ప్రాకారమండపాన్ని) ఎన్ఆర్ఐకు చెందిన దాతలు డాక్టర్ వులి గోపాల్ రెడ్డి-ప్రమీల రెడ్డి దంపతులతో కలిసి ఎమ్మెల్యే హరిప్రియా చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందారు.ఆలయ అభివద్ధికి కోటి రూపాయలు విరాళంగా ఇచ్చిన గోపాల్ రెడ్డి-ప్రమీల రెడ్డి దంపతులను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్లు భూక్య బుజ్జి, అజ్మీర బస్సీలాల్, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్,వైస్ చైర్మన్ బూడిద రాణి, ఆలయ కమిటీ చైర్మన్ నందనం కవితా, ప్రముఖులు పి.రమేష్ బాబు, పి.కుటుంబ రావు,పి.వేణు,జి.లక్ష్మణ్ నాయక్,యం.రాములు,టి.విజయ్ ఉన్నారు.

ఎలాంటి మత్తుమందు ఇవ్వలేదు...

స్థానిక ప్రభుత్వ హాస్పిటల్కి వైద్య చికిత్స నిమిత్తం వచ్చిన ముత్తితండాకు చెందిన ఆర్.పద్మకు హస్పటల్ వైద్య సిబ్బంది మత్తుమందు ఇవ్వడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళిందని వచ్చిన కథనాలు అవాస్తవం అని హాస్పిటల్ సూపరింటెండెంట్ టి.రాజేష్ అన్నారు. పద్మ ఎడమ తొంటిపై చీము గడ్డ కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి రావడంతో డాక్టర్ మహిరాజ్ చేసి చీముగడ్డను తొలగించి 5 రోజుల పాటు టాక్సీంమ్ అనే యాంటీ బయటిక్, నొప్పికి డైక్లోపినాక్, ఎసిడిటీకి ఫాంటాప్రాజోల్ ఇంజక్షన్లు ఇస్తున్నారని తెలిపారు. వైద్య కోర్సులో భాగంగా 14 తేదీన డాక్టర్ హనుమంతరావును సంప్రదించగా బీపీ చూసి, డ్రస్సింగ్తో పాటు రోజు వేయాల్సిన ఇంజెక్షన్లు వేయమని నర్స్ రమకు సిఫార్సు చేయగా ఇంజక్షన్ వేసిన కొద్ది సేపటికి పద్మ స్పృహ తప్పినట్లు గ్రహించి బీపీ చూడగా హై బీపీ ఉన్నట్లు నిర్ధారించి ప్రథమ చికిత్స అందించి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. నర్సు రమ వివరణ ఇస్తూ పద్మకు అసలు మత్తుమందు ఇవ్వనేలేదని, ఆమెతో పాటు మరో ముగ్గురికి మత్తుమందు ఇచ్చినట్లు అసత్యప్రచారం చేయడం సరికాదని,ఆమెకు కేవలం పెయిన్కిల్లర్,యాంటీబైటిక్, యాసిడిటికి సంబంధించిన ఇంజక్షన్లు మాత్రమే ఇచ్చామని వేసిన ఇంజక్షన్లను ప్రదర్శించారు. రోగి పద్మ కోమాలోకి వెళ్లలేదని ఆమె ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం క్షేమంగానే ఉన్నట్లు తెలిపారు.

పొన్నాల హయాంలోనే జనగామ అభివృద్ధి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



టీపీసీసీ మాజీ అధ్యక్షులు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మంత్రిగా ఉన్న సమయంలోనే జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాన్సాన్పల్లి లింగాజీ, మండల శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జిల్లా నాయకుడు ఉడుత రవి తదితరులు మాట్లాడారు. నియోజకవర్గంలో రిజర్వాయర్లు నిర్మించి రైతుల సాగు కష్టాలను తీర్చారని పొన్నాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేముల మల్లేశం, శ్రీనివాసు, బడికె కృష్ణ స్వామి, పట్వా కృష్ణ, మీడియా ఇన్చార్జ్ పిట్టల సతీష్, మాజీద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

16న మహిళలకు జిల్లా స్థాయి చెస్ పోటీలు...

సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ ఆదేశాలతో ఈనెల 16న మహిళలకు జిల్లాస్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా యువజన సర్వీసుల అధికారి గోపాల్రావు బుధవారం ప్రకటనలో తెలిపారు. స్థానిక మినీస్టేడియంలో నిర్వహించే పోటీల్లో గెలుపొందిన వారు ఈనెల 17న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు 9849909081 ఫోన్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

చేతివృత్తులతో ఆర్థికతను సాధించాలి

కలెక్టర్ కే.శశాంక

నవతెలంగాణ-తొర్రూరు

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు చేతివృత్తులతో కుటుంబ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచుకోవాలని, నాణ్యత మైన ప్రమాణాలతో వస్తువులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు.బుధవారం సాయంత్రం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్, స్త్రీనిధి ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టు ప్రోగ్రామ్స్గా ఎస్హెచ్జి మహిళలకు 30 రోజులపాటు భోజన వసతి, ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయగా 11వ రోజు అన్నారం రోడ్ లో గల రైతు వేదికలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ శశాంక సందర్శించారు. తొర్రూర్, పెద్ద వంగరలో 1000 మందికి శిక్షణ ఇవ్వడానికి 7కేంద్రాలలో బ్యాచ్లుగా వారికి శిక్షణను అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ పూర్తి స్థాయిలో శిక్షణను సద్వినియోగపరుచుకోవాలని, కుటుంబంకు ఆర్థికంగా భరోసా కల్పించే స్థాయికి ఇంకా ఎదగాలని, మొదటి బ్యాచ్ ముందు నడిచే బ్యాచ్ లకు ఆదర్శంగా ఉండాలని, గైర్హాజరు కాకుండా చూసుకోవాలని, చెప్పే వాటిని శ్రద్ధతో ఒకటికి రెండు సార్లు సాధన చేయాలని, సమస్యలు, అపోహలు ఉంటే వెంటనే నివత్తి చేసుకోవాలని, మార్కెట్ పరంగా విజయం సాధించాలని, ఇతరుల కంటే మెరుగైన పనితనంతో మెలకువలు నేర్చుకొని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సక్సెస్ కావాలని కలెక్టర్ శశాంక అన్నారు. గ్రామాల్లో అనేకమంది టైలరింగ్ ఉంటారు. శిక్షణ పొందుతున్న వారికి కలెక్టర్ తగు సూచన సలహాలను చేశారు.ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని, చేసే పనిలో అద్భుతమైన నైపుణ్యం అవసరమని, శిక్షణ పొంది ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ గారు, అడిషనల్ డి ఆర్ డి ఓ వెంకట్, ఎంపీ ఓ గౌస్, డిపిఎం నళిని, ఏపిఎం వరదయ్య సెర్ప్, సిబ్బంది ట్రైనర్, ట్రైనీలు పాల్గొన్నారు.

విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది

విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదని కలెక్టర్ కె.శశాంక అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ నితిన్ భవన్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల అధ్యాయన శిబిరంకు బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అధ్యయన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ అధ్యయన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సక్సెస్ సాధించాలని అన్నారు. ఈ దేశానికి గొప్ప పౌరులను అందించాలన్న సంకల్పంతో వందేమాతరం ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులు విశిష్ట కృషి చేయాలని,పది సంవత్సరాల కృషి విద్యార్థి జీవితాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. ఓరియంటేషన్ పరీక్ష పద్ధతిలో సాధన చేయాలని, ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయుల సూచనల మేరకు ఎలా చదవాలనేది గ్రహించాలని, ఒత్తిడికి లోను కావద్దని, తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా పేరు ప్రఖ్యాతలు సాధించాలని, ఒకరికి ఉపాధి కల్పించే విధంగా భవిష్యత్తులో స్థిరపడాలని కలెక్టర్ శశాంక ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు అందజేస్తూ టెన్ బై టెన్ సాధించాలన్నారు. 10వ తరగతి 18వ అధ్యయన శిబిరానికి విచ్చేసి విద్యార్థులతో పాటుగా నేలపైనే కూర్చొని కలెక్టర్ శశాంక భోజనం చేశారు. సేవాలాల్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, నివాళులు అర్పించారు. అనంతరం వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర మాట్లాడుతూ వందేమాతరం ఫౌండేషన్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ 2023కుగాను వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 కేంద్రాలలో టాలెంట్ టెస్ట్ను నిర్వహించగా 1270 మంది ఈ పరీక్షకు హాజరయ్యారని,అత్యంత ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు సాధించిన 350 మంది విద్యార్థిని విద్యార్థులకు 50 రోజులపాటు ఉచిత భోజన వసతి, అకామినేషన్, నైపుణ్యతగల ఉపాధ్యాయుల బోధన తోపాటు రివిజన్ టెస్టులు, మెయిన్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందన్నని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీకి తొత్తుగా పనిచేస్తున్న కలెక్టర్

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్గడ్

ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయవలసింది కలెక్టర్, అధికార పార్టీకి, ఎమ్మెల్యేముత్తిరెడ్డికి తొత్తుగా పని చేస్తున్నారని, జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కుర్చీకి పరిమితమై పాలన సాగిస్తున్నారని, జనగామ జిల్లా పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ లబ్దిదారుల ఇండ్ల సమస్యను పరిష్కరించకుండా, ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి తొత్తుగా మారి పరిపాలన సాగిస్తున్న జిల్లా కలెక్టర్ శివలింగయ్యను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మూడో విడత ఇందిరమ్మ లబ్దిదారులు వారికి కేటాయించిన ఇళ్లస్థలాల వద్ద రాత్రి అని లెక్కచేయకుండా గూడు కోసం వారందరూ అక్కడే చలిని సైతం లెక్కచేయకుండా వంట వార్పు ఏర్పాటు చేసుకొని బస చేస్తున్నారని వారన్నారు. గతంలో జనగాం జిల్లాలో పనిచేసే బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఆర్డీవో, తాసిల్దార్లు జనగామ పట్టణానికి 560 డబల్ బెడ్రూమ్లు మంజూరైనాయని చెప్పి మీరు చిన్నగా నిర్మించుకున్న ఇండ్లను కూల్చి వేసి మాకు అప్పగించండి అంటూ లబ్దిదారులకు చెప్పడంతో ఇండ్లను కూల్చి వారికి అప్పగించడం జరిగింది. ఇండ్లు పూర్తి కాగానే మీకే అప్పగిస్తామని చెప్పారు. కానీ లబ్దిదారుల అనుమతి లేకుండా డబుల్ బెడ్ ఇండ్ల శంకుస్థాపన చేయడం జరిగింది. ఇట్టి విషయంలో హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టు ఇందిరమ్మ లబ్దిదారులను ఎటువంటి 'డిస్టప్' చేయకూడదని జిల్లా కలెక్టర్ను ఆదేశించడం జరిగిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ప్రారంభించి నాలుగున్నర సంవత్సరాలు దాటిందని, నేటికీ పూర్తి కాలేదు అన్నారు. గతంలో వార్డు సభల ద్వారా ఎన్నికైన పేదలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం జిల్లా కలెక్టర్ శివలింగయ్య చేస్తున్నాడని ఆ ప్రయత్నాన్ని వెంటనే మానుకోవాలని, ఇప్పటికైనా కలెక్టర్ పేదల పట్ల చిత్తశుద్ధితో మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల సమస్యను పరిష్కరించి వారికి కేటాయించిన స్థలాలను వారికి అప్పగించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు నల్ల తీగల శ్రీనివాస్, కాట సుధాకర్, సిద్ధం సోమయ్య, ఎస్.కె ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న యువత

నవతెలంగాణ-నెల్లికుదురు

తండ్రి చనిపోయి పిల్లలు బాధపడవద్దు అనే ఉద్దేశంతో గ్రామంలోని యువత కొంత డబ్బు జమ చేసుకొని మృతి చెందిన పిడుగు ఉపేందర్ కూతురు అనుప్రియ పేరు మీద కొంత డబ్బులు డిపాజిట్ చేసి ఆ కుటుంబానికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువత చెన్నబోయిన శ్రీనివాస్ దాసరి సుధాకర్, ఒరే అశోకులు మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో ఇటీవలే ప్రమాదవశత్తు మరణించిన పిడుగు ఉపేందర్ కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతడి కూతురు పిడుగు అనుప్రియాకి సుకన్య యోజన అకౌంట్ తీసి 33.600 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి బాడ్ వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో చెన్నబోయిన శ్రీనివాస్, దాసరి సుధాకర్, ఒర్రె అశోక్,షబ్బీర్, బన్ను రాజు, సర్దార్, ఈశ్వర్, రమేష్, యువకులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి : జెడ్పీటీసీ

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణప్రభుత్వం 10వ తరగతి విద్యార్థుల్లో మెరుగైన ఫలితాల్ని సాధించటం కోసం ప్రతీ రోజు ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుందని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ స్థాయిలో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థుల ప్రత్యేక శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఉదయం పూట టిఫిన్, సాయింత్రం స్నాక్స్ అందచేయుటకు ఒక్కొక్క విద్యార్థికి ప్రతి రోజు 15 రూపాయలు ఖర్చు చేయుటకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.ఈ సౌకర్యాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం తగిన విధంగా వినియోగించి పిల్లలకు సకాలంలో అందచేయాలని కోరారు. ఇప్పటికే దాతలు సహకారం అందిస్తున్నారని, అన్నిరకాల సహాయ సహకారాలు తీసుకొని మెరుగైన ఫలితాల్ని సాధించాలని విద్యార్థుల్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బివి.రావు, ఫిజిక్స్ ఉపాధ్యాయులు చంద్రమౌళి, జ్యోతి, కే.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

ఫిబ్రవరి 20వ తారీకున హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మండలంలో అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో బాలాజీపేట, కోయగూడెం గ్రామాలలో ఫిబ్రవరి 20వ తారీకున హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏజెన్సీ గ్రామాల ప్రజలకు పిలుపునిస్తూ గ్రూప్ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ వస్తే పోడు భూములకు పట్టాలు వస్తాయని ఆశపడ్డ పోడు రైతులకు కెసిఆర్ పాలనలో నిరాశ మిగిలిందన్నారు. అధికారంలో వచ్చి 8 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ఒక్క గిరిజనుడికి పట్టా ఇవ్వలేదని, మూడు దఫాలుగా సర్వేలు నిర్వహించి చివరికి రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావుడి ప్రచారంచేస్తూ అరకొరగా కుటుంబానికి మూడు సెంట్లు నుండి రెండు మూడు ఎకరాలకు మించకుండా పట్టాలు ఇస్తానని ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. మూడు ఎకరాల భూమి కొనుగోలు పథకం ఇంకా ప్రారంభికే నోచుకోలేదని, పైగా టైగర్ జోన్, అభయ అరణ్యాల పేరుతో ఆదివాసి గ్రామాలను ఖాళీ చేయించే కుట్రలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా కెసిఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2026 అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల భూమికి పట్టాలి వాళ్ళని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు అడవులను దారాదత్తం చేసే, అటవీ హక్కులను నిర్వీర్యం చేసే అటవీ సంరక్షణ నియమాలు 2022ను ఉపసంహరించాలని రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలను అమలు చేస్తూ ఆదివాసీల అటవీ హక్కులను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనియెడల ఆదివాసి ప్రాంతాల నివసించే ప్రజలందరూ ఐక్యంగా ప్రతిఘటన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, మోకాళ్ళ రమేష్, బిరియాని ఏసుదాస్, కొత్త రాందాస్, ఎర్రమల్లె, వెంకన్న, గంగరబోయిన రమణయ్య, నిమ్మరబోయిన సహదేవ్, ఎర్ని వెంకటేష్, గుడిబోయిన బిక్షం, లావుడియా గోవర్ధన్, చిర్రనరేష్, నిమ్మరబోయిన ఎర్రయ్య, బిక్షం పాల్గొన్నారు.

రాచరిక పాలన అంతానికి ఐక్యంగా పనిచేయాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమయ్య

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో సాగుతున్న రాచరిక పాలన అంతానికి పార్టీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని శక్తి కేంద్ర ఇన్చార్జ్ జలగం ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు హామీల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి పథకాలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి వివరించాలన్నారు. పార్టీ పటిష్టతకు నాయకులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మరబోన సుధాకర్, ఎంపీటీసీ సాయిని ఝాన్సీ రవి, వెంకన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నాం

ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-జఫర్గడ్



సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నట్లు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. మండలంలో కూనూర్ గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి పనులకు, మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, చేయడం జరిగింది. అనంతరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్లపూ వెంకట నర్సింగరావు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. మాట్లాడుతూ తెలంగాణ శరవేగంగా అభివృద్ధిలోపాటు అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికేతరులతో ఎన్నడూ కూడా స్టేషన్ఘన్పూర్ అభివృద్ధి చెందలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, వైస్ ఎంపీపీ కనకయ్య, పిఆర్ఓ పసునూరి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసీలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ 2వ ఉప గవర్నర్కు నామినేషన్లు స్వీకరణ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు 320 ఎఫ్ జిల్లా లయన్స్ క్లబ్ 2023-24 సంవత్సరానికి గాను రెండవ ఉప గవర్నర్ పదవులకు బుధవారం తొర్రూరు లయన్స్ సేవా భవన్లో నామినేషన్ల కమిటీ చైర్మన్ పూర్వ గవర్నర్ లయన్ డాక్టర్ కుందూరు రాజేందర్రెడ్డి, కెమెరా విశ్వేశ్వరరావులకునామినేషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ క్లబ్లు హనుమకొండ థౌజెండ్ పిల్లర్స్, అభయ, సుబేదారి, వినూతన, ముత్తారం, తొర్రూరు, జనగాం, కాజీపేట, కాజీపేట జంక్షన్, హనుమకొండ, వరంగల్ క్లబ్బులకు సంబంధించిన పిఎస్టీలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. వివిధ క్లబ్ల నుంచి తరలి వచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విజయంలో భాగస్వామ్యాన్ని అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో థౌజండ్ పిల్లర్స్ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి కార్యదర్శి నవీన్ కుమార్, కోశాధికారి మధు, కోఆర్డినేటర్ శ్రీరామ్ శ్రీనివాస్, ఉమెన్ వింగ్ కోఆర్డినేటర్ త్రివేణి రెడ్డి, హానరింగ్ చైర్మన్ జయశ్రీ, వినూతన క్లబ్ అధ్యక్షురాలు సునీత, హనుమకొండ పూర్వ రీజియన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కాజీపేట క్లబ్ కార్యదర్శి మల్లికార్జున్, రీజియన్ చైర్ పర్సన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోస్టు ఇవ్వాలి : ఏఐసీటీయూ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీలో కార్మిక వర్గం నుంచి ఒక డైరెక్టర్ పోస్టు కేటాయించాలని ఏఐసిటీయు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేశారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావుకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ మార్కెట్ అధ్యయన యాత్రలో భాగంగా గత ఏడాది సెప్టెంబర్ నెలలో మహారాష్ట్రలోని సాంగ్లీ వ్యవసాయ మార్కెట్ను సందర్శించినట్లు తెలిపారు. సాంగ్లీ వ్యవసాయ మార్కెట్లో కార్మిక వర్గం నుంచి ఒక డైరెక్టర్ పోస్టును కేటాయించారని వివరించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో కార్మిక వర్గాల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గాల నుంచి ఒక డైరెక్టర్ పోస్టు ఎంతో అవసరమన్నారు. కార్మికుల తరఫున మార్కెట్ కమిటీలో తమ సమస్యలను విన్నవించుకునేందుకు కమిటీ దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రాతినిధ్యం వహించేందుకు డైరెక్టర్ ఉండాలన్నారు. ఇప్పటికైనా పాలకులు ఉన్నతాధికారులు చొరవ చూపి కార్మికుల సంక్షేమం దృష్ట్యా కమిటీలో చోటుకల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ కిషన్, నేరడ వీరస్వామి, బానోత్ వీరు, చిన్నా, నిమ్మరబోయిన వెంకన్న, బానోత్ సురేష్, భద్రు, తేజావత్ లచ్చు, బాదావత్ యాకూబ్, మల్లమ్మ, ఎల్లమ్మ, భూలక్ష్మి, నాగేంద్ర, పద్మరజిత, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ట్రైనింగ్ కలెక్టర్

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మహబూబాబాద్ ట్రైనింగ్ కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. జీపీ కార్యాలయంను సందర్శించారు. అంతకు ముందే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 28 వరకు ఎంపీడీవోగా బాధ్యతలో ఉండనున్నట్లు తెలిపారు. నర్సరీలు, గ్రామపంచాయతీలను సందర్శించి పలు రికార్డులను పరిశీలిస్తారు. వారి వెంట ఎంపీడీవో శ్యాంసుందర్, స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్, ఎంపీ ఓ.యాకయ్య, సీసీ పాయక్ అలీ, వైద్యాధికారి కరుణాకర్ ఉన్నారు.

కామ్రేడ్ ధర్మభిక్షం 101 జయంతి వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

గీత పనివారల హక్కుల కొరకై నిరంతర పోరాటం చేసి వారి హక్కులు సాధించిన ఏకైక నాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గీత పని వారల సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ భిక్షమని తెలంగాణ గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ అన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలో గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 101 జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాల వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గీత పని వారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా వెంకటేశ్వర్ల గౌడ్తో కలిసి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారి కొరకు గీత పనివాళ్ల సంఘాన్ని ధర్మభిక్షంగా నాయకత్వంలో 1952 లో ఖమ్మం జిల్లా అయిన గార్ల మండలంలో స్థాపించడం జరిగిందన్నారు. హర్రాజ్ విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి సొసైటీలు సాధించుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తాటి చెట్టుపై పడి మరణించిన కార్మికునికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా సాధించటంలో అదేవిధంగా తాటి ఈత వన పెంపకానికి ప్రతి సొసైటీకి 560 జీవ ప్రకారం 5 ఎకరాల భూమిని సాధించుకోటంలో ధర్మం బిక్షంగా ఎనలేని కృషి చేశారన్నారు. కామ్రేడ్ ధర్మదీక్ష కోరిక మేరకు హైదరాబాదులో నక్లెస్ రోడ్ సెంటర్లో నీర పరిశ్రమ స్థాపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గీత పని వారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా వెంకటేశ్వర్లు గౌడ్, సంఘం జిల్లా సమితి సభ్యులు చిర్రా సత్యనారాయణ గౌడ్, నల్ల మాస మహేష్ గౌడ్, బైన స్వామి. వై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో లంబా డీల ఐక్య వేదిక(లైవ్) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇల్లందు శాసన సభ్యులు బానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా నాయకులు అంగోతు శ్రీకాంత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, లంబాడీల ఐక్య వేదిక మండల అధ్యక్షుడు జరుపుల శ్రీనివాస్ నాయక్, ఎస్ఐ రమాదేవి, ఏఓ రాంజీ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మంగిలాల్ నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు కిషన్ నాయక్, లింగ్యా నాయక్, భద్రు నాయక్, రూప్లా నాయక్, రామారావు నాయక్, రాంబాబు నాయక్, బంజారా పూజారులు పశ్యా సాధువు, సొంలా సాధువు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రామాలయం విధి ప్రాంగణంలో...

మండల కేంద్రంలోని రామాలయం విధి ప్రాంగణంలో సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి కార్యక్రమం, భారీ భోగ్ బండారో కార్యక్రమం సేవా లాల్ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవము, అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని తెలిపారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం తిరు మల ప్రభాకర్ రెడ్డి, హెచ్.పీ గ్యాస్ అధినేత బానోతు గోపాల్ నాయక్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, టీఎస్ టిటిఎఫ్ మండల అధ్యక్షులు బద్రు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామారావు నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు బానోతు రవీందర్ నాయక్, సేవాలాల్ రైతు సేన బయ్యారం మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, సాధువులు విశ్వనాయక్, సోమ్లా నాయక్, సేవాలాల్ సేన మండల ప్రచార కార్యదర్శి భూక్య చిరంజీవి నాయక్, రైతు సేన జిల్లా నాయకులు నాగ నాయక్, లక్ష్మణ నాయక్, భూక్య మోహన్ నాయక్, మంగీలాల్ నాయక్, రామచంద్ర, మహిళలు చిలకమ్మా కవిత, జ్యోతి, వనిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు- మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి పనులను నెలలోపు పూర్తిచేయాలని ఎంపీఓ కూచన ప్రకాష్ అన్నారు. మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో మనఊరు-మనబడి కార్యక్రమంలో నిర్మిస్తున్న పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానికి అనుగుణంగా మౌలికవసతులు కల్పించి నిర్మించాలని తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, రైతు కోఆర్డినేటర్ సాంబయ్య,పాల్గొన్నారు.



బాధితకుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని వసంతాపూర్‌కు చెందిన ఇటుకల రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం రాత్రి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, నాయకులు పోతు రమణారెడ్డి, తోకల సమ్మిరెడ్డి, ఎస్ కే గౌస్, రమేష్, బేర్ల రాకేష్, కొత్తగట్టు సాయి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-నడికూడ

మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుండాలని తహశీల్దార్ మహేందర్, సర్పంచ్ రవీందర్‌రావులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మార్చిన 8 పురస్కరించుకుని మండల కేంద్రంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ నడికూడ కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సర్వోదయ సంస్థ ఎంతగానో తోడ్పడుతుందని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా నడికూడ గ్రామ మహిళ వార్డ్ సభ్యులు సంగాల పద్మ,మామిడి హిమబిందు, గొడిశాల శోభ, ఎలకంటి సత్యాలక్ష్మి లను సన్మానించారు. సర్వోదయ సంస్థ ప్రతినిధులు ఇందిరా, శ్రీలతలను శాలువాలతో సత్కరించారు.

అదే విధంగా అంగన్‌వాడి టీచర్స్ అనిత, కళావతి, వినోద, సంపూర్ణ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ ఆర్గనైజేషన్ వారు రవీందర్, సుమన్, హేమలత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గండ్ర దంపతుల సహకారంతో అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి సహకారంతో గ్రామంలో అభివద్ధి పనులు చేస్తున్నట్లు సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనానికి స్లాబ్ నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ రాజిరెడ్డి పాల్గొని పనులను ప్రారంభించారు. గండ్ర దంపతుల సహకారంతో సిసి రోడ్ల నిర్మాణం, సైడ్ కాలవల నిర్మాణం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

విద్యార్థులకు 30 స్టీల్ ప్లేట్ల వితరణ

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ఎంపిపిఎస్ చింతలతండ విద్యార్థులకు 30 స్టీల్ ప్లేట్లను గతంలో ఎంపిపిఎస్ మాటుతండా పాఠశాలలో పనిచేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు గోపు ఇన్నారెడ్డి వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు నట్టే మహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పురప్రముఖులు ఇన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్నారై అరవిందరావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట



గ్రేటర్ వరంగల్ 46 డివిజన్ రాంపూర్ వాస్తవ్యులు తక్కలపల్లి అరవిందరావు ఎన్నారై పుట్టిన రోజు సందర్భంగా అరవింద్ యువసేన అధ్వర్యంలో మిత్రులు రాంపూర్ హైస్కూల్ విద్యార్థులు150 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ గత పదేళ్లుగా హైస్కూల్‌కి మినరల్ వాట ర్ ఉచితంగా పంపిణీ చేయడం పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు చందరాజు సునీల్, హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు హరి, రవీందర్, సుమ,సోమయ్య గ్రామస్తులు మునిగాల వెంకటయ్య, మహేష్, కడరి దేవయ్య సాంబయ్య, యూత్ నాయకులు మరియదాస్, కృష్ణంరాజు, అమత్, వినయ్, గిరిధర్, భరత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన బి.కుమార్

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూర్ మండల నూతన సీఐగా బి.కుమార్ బుధవారం బాధ్యతలను చేపట్టారు.విఆర్ లో ఉన్న కుమార్‌ను సోమవారం సీపీ రంగనాథ్ బదిలీ చేస్తూ ఆత్మకూర్‌కు పోస్టింగ్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ కుమార్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలోమండలాన్ని కొనసాగే విధంగా చూసేందుకు మండల ప్రజలు సహకారాన్ని అందించాలని ప్రజలను కోరారు.

వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

నవతెలంగాణ-ఆత్మకూర్

వీరత్వానికి ఛత్రపతి శివాజీ ప్రతీక అని,యువత లక్ష్య సాధనకు శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని సొసైటీచైర్మన్ ఏరుకొండరవీందర్‌గౌడ్ అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలం ర్యాలకుంట(నందిగామ)లో ఆరే కటిక పుత్రులు ఏర్పాటు చేసిన ఛత్రపతి విగ్రహానికి రూ.10,116లు అందజేశారు. ఈ సందర్భంగా ఆరే కటిక ప్రజాప్రతినిధులు రజినిరవీందర్ గౌడ్‌కు కతజ్ఞతలు తెలిపారు.

ఈజీఎస్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ సర్పంచ్ ఊర రవీందర్‌రావు అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిన్నెర మణి, ఎంపీటీసీ అప్పం చేరాలు, వార్డుసభ్యులు పిడుగురమేష్, గొడిశాల రంజిత్, మొర్రి సారయ్య, చింతలపెల్లి రవీందర్‌రావు, ఎలకంటి రాజు, తాళ్ల వంశీ, ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు, మాజీ డైరెక్టర్ నెహారుగొమ్ముల రవీందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తాళ్ల స్వామిరాజ్, సి.రామచందర్, రావు,ఇంద్ల రమేష్‌లు పాల్గొన్నారు.

వీరన్న నాయక్‌కు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబీతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా వీరన్న నాయక్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిహనుమకొండఏకశిలా పార్క్ ఎదురుగా చక్రవర్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా బుధవారం చింత నెక్కొండ ఎంపిటిసి సుభాషినివాసు, మాజీ ఎంపిటిసి కుడికాల శ్రీధర్ తదితరులు పరామర్శించి ఆయనకు ధైర్యం చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-కాజీపేట

మద్యం సేవించి వాహనాలను పట్టుబడిన వారిలో ఒకరికి జైలు శిక్ష విధించినట్లు కాజీపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ పుష్ప రెడ్డి ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సిబ్బంది వాహనాలతనిఖీ నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని బుధవారం కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే విద్యాసాగర్‌రావు ఒకరికి 2రోజులు జైలు శిక్ష విధించగా వారిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించడం జరిగింది. మరో 17 మందికి 31000 జరిమానా విధించినట్లు తెలిపారు.

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు అవగాహన సదస్సు పూర్తి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పదవతరగతి పరీక్షలు, ప్రశ్నాపత్రంపై నిర్వహించిన అవగాహన సదస్సు బుధవారం నాటికి ముగిసిందని మండల నోడల్ ఆఫీసర్ జి లింగారెడ్డి తెలిపారు. అవగాహన సదస్సులు విద్యార్థులు రాయబోతున్న పబ్లిక్ పరీక్షలకు ఈ అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు.

తూర్పులో ఎగిరేది కాంగ్రెస్ జెండానే : కొండా

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేపడుతున్న హాత్ సే హాత్ జూడో యాత్ర బుధవారం 20వ డివిజన్‌లో కొనసాగింది. ఈసందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కెసిఆర్ మాయమాటలు నమ్మి ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అనిఅన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే మరిన్ని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్గొండ రమేష్, మడిపల్లికృష్ణ, కూరతోట సదానందం, మీసాల ప్రకాష్, చిప్ప వెంకటేశ్వర్లు, కుసుమసతీష్ వసీం, దాసరి రాజేష్, బత్తుల వినోద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్

నవతెలంగాణ-సుబేదారి

అభివద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి అని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ అరవింద్ కుమార్ అన్నారు. హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి, ఖమ్మం జిల్లా లకు సంబంధించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ అంశాల మీద కలెక్టర్‌లు, అడిషనల్ కలెక్టర్‌లు, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన హన్మకొండ కలెక్టరేట్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి జీవో నంబర్ 58, 59 ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ,పలు పథకాలకింది కొనసాగుతున్న అభివద్ధి పనులు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్‌అర్బన్ డెవలప్మెంట్ అంశాల మీద కలెక్టర్‌లు, అడిషనల్ కలెక్టర్‌లు, మున్సిపల్, రెవెన్యూ, సంబంధించిన అధికారులతో సమీక్షించారు. జీవో నంబర్.58, 59కు అనుగుణంగా భూముల అసైన్‌మెంట్, క్రమబద్ధీకరణ, హక్కుల బదలాయింపును పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కోరిన విధంగా ప్రతి మున్సిపాలిటీ పది అంశాలను ఖచ్చితంగా చేయాలన్నారు. టీయూఎఫ్ఐడిసీ పథకం క్రింద ప్రతి మునిసిపాలిటీలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఈ నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చేయాలని అన్నారు. అమృత్, పట్టణ ప్రగతి, జనరల్ ఫండ్, ఎస్ డిఎఫ్, సీఎం అసురన్స్ పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగంపెంచి పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అరవింద్ కుమార్ మినీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నగర మేయర్ గుండు సుధారాణి హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, డాక్టర్ గోపి, జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ప్రావీణ్యలతో కలసి మంచినీటి సరఫరా, ఫ్లడ్ యాక్షన్ ప్లాన్, మినీ స్టేడియాల ఏర్పాటు, కాళోజీ కళా క్షేత్రం, వరంగల్, బస్ స్టేషన్ ల నవీకరణ, స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మహా నగరంలోని 66 డివిజన్లలో వచ్చే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాధాన్యత క్రమంలో స్వల్పకాలిక దీర్ఘకాలిక పనులను చేపట్టాలన్నారు. అవసరమున్న చోట డక్ట్‌లను నిర్మించాలని, ప్రాధాన్యత క్రమంలో ముఖ్యమైన పనులను యుద్ధప్రాతిపదికన చేయాలని అన్నారు. నాళాలలో డిసిల్ట్ చేయాలని, 5 ఫ్లోటింగ్ ట్రాష్‌మెషిన్‌లు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. వరంగల్ గ్రేటర్ పరిధిలో గల నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కొక్క మినీ స్టేడియం చొప్పున ఏర్పాటు చేయాలన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగంపెంచి జూన్ 2 వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు.వరంగల్ బస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న మాదిరిగానే హనుమకొండ బస్ స్టేషన్ ఏర్పాటుకు కూడా ఆర్టీసీ అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, ఖమ్మం అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, డేవిడ్, అశ్విని తానాజీ వాకిడే, శ్రీవత్స కోట, దివాకర, స్నేహలత, మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు వాసుచంద్ర, రాము, మహేందర్ జి , మునిసిపల్, రెవెన్యూ పబ్లిక్ హెల్త్ అధికారులు, 16మునిసిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

గోర్ బంజారాలకు అండగా ఉంటా : చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్‌వరంగల్ పశ్చిమనియోజకవర్గంలోని గోర్ బంజారాలకు అండగా ఉంటానని ప్రభుత్వ చీఫ్ వినయ్‌భాస్కర్ హామీ ఇచ్చారు. బుధవారం గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘంఆధ్వర్యంలో నిర్వహించిన 284వ జయంతి ఉత్సవాల నిర్వహణ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ వినయభాస్కర్ హనంకొండ చౌరస్తాలో మాట్లాడుతూ గోరు బంజారాలకు అండగా ఉంటానని సేవాలాల్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతోఅద్భుతంగా నిర్వహిస్తుందని అలాగే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. కుడా చైర్మన్ మాట్లాడుతూ గిరిజనుల మీద తమకు ఎనలేనని ప్రేమ కలిగి ఉన్నామని అన్నిసంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అందజేస్తున్నదని సేవాలాల్‌మార్గంలో అందరూ నడుచుకోవాలనికోరారు.ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు గుగులోతు దివ్యరాణి రాజు నాయక్, లావుడియా రవి నాయక్, మామిళ్ల రాజు, పుల్సిన్ చౌహన్, కాశీరాంనాయక్,విఎస్.నాయక్,గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్, పూజారి జవహర్లాల్,రవీందర్‌నాయక్, తిరుపతి, వినేష్‌లోక్ నాయక్, సునీల్, ఉషన్, కర్ణాకర్ , ఏరియా, వెంకట్, ఫణికుమార్, సమ్మలాల్ నాయక్, ప్రదీప్‌కుమార్‌నాయక్, రవీంద్రఫ్రొఫెసర్ వీరు నాయక్,, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవలాల్ జయంతి వేడుకల్లో అరూరి

పర్వతగిరి : మండల కేంద్రంలోని జెఆర్ఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సంత్‌సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరిరమేష్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కమల, జడ్పీటీసీ బానోత్ సింగ్ లాల్,సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, రైతు బంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, సర్పంచ్‌లు, యంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సెవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షుడు అనిల్ రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, ఎస్టీసెల్ అధ్యక్షులు లచ్చునాయక్, భాస్కర్‌నాయక్, ఉపసర్పంచ్‌లు వీరన్న నాయక్, యుగంధర్ నాయక్, బంగ్లా నాయక్, రవీందర్ నాయక్, దేవరాజ్, కూసం రామచందర్, కందికట్ల అనిల్,రవి సురేందర్ రావు,నాయకులు కంటెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీవోస్‌కాలనీ : గిరిజన సమస్యల సాధనకై పోరాటమే సేవాలాల్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని టీజేఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి వక్కడోతు వీరన్న నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15 నుండి 20 వరకు జరుగుతున్న సేవాలాల్ 284వ జయంతోత్సవాలలో భాగంగా బుధవారం హన్మకొండ రాంనాగర్‌లో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో డి భానునాయక్ అధ్యక్షతన సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రైతు నేత ఎం.చుక్కయ్య హాజరై మాట్లాడుతూ బంజారాల మార్గ దర్శకుడు, గొప్ప సంఘసంస్కర్త, పోరాట యోధుడు గిరిజనులు సంచార జీవనం నుండి స్థిర నివాసాలైన తండాలను ఏర్పాటు చేసుకుని వ్యవసాయ అభివృద్ధికి పాటు పడాలని హితబోధ చేసి వారిని అభివద్ధికి బాటలు వేశారన్నారు. మూఢ విశ్వాసాలను విడనాడాలని,సమస్యల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని చెప్పి గిరిజనులను జాగతం చేశారని చెప్పారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలతో పాటు ఇచ్చిన వాగ్దానాల అమలుకై పోరాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వల్లకొండా శ్రీకాంత్, జగన్‌నాయక్,తిరుపతినాయక్,రమేష్ నాయక్, లాలూనాయక్, సిద్దు నాయక్ ,నరసింహ నాయక్, శ్రీనునాయక్, లాలూ, రవినాయక్ సుదర్శన్ నాయక్, రామ మౌనిక పాల్గొన్నారు.

గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు ఘటనతో పలు రైలు రద్దు కుదింపు, దారి మళ్లింపు...

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు - రైల్వే శాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట రైల్వే జంక్షన్ సికింద్రాబాద్ రైల్వే సెక్షన్‌లో బీబీనగర్-ఘట్కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం ఉదయం జరిగిన విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళుతున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో దక్షిణ మధ్య రైల్వే శాఖ కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా నడిచే పలు ప్రయాణికుల రైలు రద్దు, కుదింపు దారి మళ్లింపు చేసి నడిపించింది. వీటితో పాటుగా రైల్వే అధికారులు కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా పలు రైలు ఆలస్యంగా నడిపించారు. రైల్వే శాఖ పలు రైలురద్దు చేయడం కుదించడం దారి మళ్లించడంతో కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా బల్లార్షా విజయవాడ సికింద్రాబాద్ సెక్షన్లతో పాటుగా వివిధ ప్రాంతాలకు పలు రైలు ద్వారా వెళ్ళు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెల్లవారగానే గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు బీబీనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పి ప్రమాదానికి గురైందని రైల్వే అధికారులు ఎక్కడి రైలు అక్కడ నిలిపివేశారు. రైళ్ల రద్దు తెలవడంతో ఆయా రైలులో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాజీపేట రైల్వే జంక్షన్ లోనే పలు రైళ్ల రద్దు కుదింపుతో ఆయా రైళ్ల ప్రయాణికులు గంటల తరబడి రైల్వే జంక్షన్ లో నిరీక్షించారు.

రైల్వే అధికారులు వివిధ ప్రాంతాల నుంచి భాగ్యనగర్ కాకతీయ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలుతో కాజీపేట రైల్వే జంక్షన్ చేరుకున్న ప్రయాణికులకు ప్రత్యామ్నాయంగా సికింద్రాబాద్ ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు, అదేవిధంగా ఆలస్యంగా నడిచిన సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వసతులు కల్పించి ప్రయాణికుల గమ్యస్థానాలకు పంపించారు.

రద్దు పరిచిన రైళ్లు..

సికింద్రాబాద్ విజయవాడ మధ్య నడిచే ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు రాకపోకలు రైల్వే అధికారులు రద్దు పరిచారు. కాజీపేట వరంగల్ సికింద్రాబాద్ ల మధ్య నడిచే పుష్‌పుల్ రైలు రద్దుపరిచారు. మణుగూరు సికింద్రాబాద్ మధ్య నడిచే కాకతీయ ప్యాసింజర్ రైలు కాజీపేట, సికింద్రాబాద్ మణుగూరుల మధ్య నడిచే కాకతీయ రైలురద్దు పరిచారు. బల్లార్షా సికింద్రాబాద్ భాగ్యనగర్, భాగ్యనగర్ రైలును కాజీపేట రైల్వే జంక్షన్ వరకు మాత్రమే కుదించారు. తిరిగి సాయంత్రం అదే రాయుడు కాజీపేట రైల్వే జంక్షన్ బల్లార్షా రైల్వే స్టేషన్ల మధ్య వరకు భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌రైలుగా పంపించారు. గుంటూరు-సికింద్రాబాద్‌ల మధ్య నడిచే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలుకాజీపేట వరకు కుదించారు. తిరిగి అదే రైలు మధ్యాహ్నం గోల్కొండ రైలుగా మార్చి కాజీపేట నుంచి గుంటూరు వరకు నడిపించారు.

విజయవాడ-సికింద్రాబాద్ మధ్య నడిచే శాతవాహన రైలు వరంగల్ రైల్వే స్టేషన్ వరకు కుదింపు చేసి తిరిగి సాయంత్రం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి విజయవాడ వరకు నడిపించారు.

దారి మళ్లింపు..

దానాపూర్, తిరుపతి హజరత్ నిజాముద్దీన్ యశ్వంతపూర్ ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రాజా కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా కాకుండా దారి మళ్లించి సికింద్రాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పెద్దపల్లి రైల్వే స్టేషన్ల మీదుగా నడిపించారు. ఆదిలాబాద్ తిరుపతి మధ్య నడిచే కృష్ణ హైదరాబాద్ హౌరాల మధ్య నడిచే ఈస్ట్ కోస్ట్ రైళ్లను దాదాపు ఆరు గంటలు ఆలస్యంగా నడిపించారు.

మహాశివరాత్రి కి పకడ్బందీ ఏర్పాట్లు : దాస్యం

నవతెలంగాణ-సుబేదారి

మహాశివరాత్రికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో మినీ సమావేశ మందిరంలో మహాశివరాత్రి పర్వదినంపై ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, సీపీ రంగనాథ్ కలెక్టర్ సిక్త పట్నాయక్, మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్యతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పకడ్బందీ ప్రణాళికతో మనస్ఫూర్తిగా, భక్తిభావంతో విధులు నిర్వర్తించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. ఈనెల 16 నుంచి 24 వ తేదీ వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. వేయి స్తంభాలు గుడి, మెట్టు గుట్ట క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రశాంత వాతావరణంలో స్వామివారలను దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడాలోపాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. భక్తులకు సాఫీగా దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. వేయిస్తంభాల దేవాలయం తో పాటు మెట్టుగుట్ట ఆలయం లలో లక్షల సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నదన్నారు. ఈ మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధానంగా క్యూలైన్లు, లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం, తాగునీరు, శానిటైజేషన్, పార్కింగ్, ట్రాఫిక్‌పై దష్టి పెట్టాలని, మెట్టు గుట్ట వద్ద గత ఈతగాళ్లను నియమించాలని సూచించారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు వసతి కల్పించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, క్షేత్రానికి వచ్చి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వాసు చంద్ర, కూడా పిఓ అజిత్ రెడ్డి, భద్రకాళి దేవస్థానం ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

స్టేట్ మున్సిపల్ సెక్రెటరీని కలిసిన కాంట్రాక్టర్లు

నవతెలంగాణ-వరంగల్

హన్మకొండ కలెక్టరేట్ లో బుధవారం జీ డబ్ల్యు ఎం సీ హన్మకొండ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేట్ మున్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ ను కలిసి తమకు రావలసిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ జీడబ్ల్యుఎంసీ పరిధిలోని జనరల్ ఫండ్ అకౌంట్ సెక్షన్‌లో 70 కోట్లు పెండింగ్లో ఉన్నాయని, గత తొమ్మిది నెలల నుండి పేమెంట్ లేక ఇబ్బందికి గురవుతున్నామని మున్సిపల్ సెక్రెటరీకి చెప్పారు. పనులు పూర్తిచేసి పెండింగ్‌బిల్స్ 30కోట్ల వరకు ఉన్నాయని చెప్పారు. మొత్తం అంచనా 100 కోట్లు దాటి పెండింగ్ బిల్లులు ఉన్నాయని చెప్పారు. దానికి వెంటనే స్టేట్ మున్సిపల్ సెక్రెటరీ తక్షణమే బిల్లులు విడుదల చేస్తానని మాట ఇచ్చారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత, ఆర్థిక, సామాజిక రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ తమ కార్యాలయంలో డిడబ్ల్యూఓ సబిత మాట్లాడుతూ మార్చి8న నిర్వహించే 'అంతర్జాతీయ మహిళ దినోత్సవం' సందర్భంగా మహిళా సామాజిక ,ఆర్థిక సాధికారత రంగాలలో అసాధారణమైన పరిస్థితులలో అత్యుత్తమంగా పనిచేసిన మహిళాసాధకులకు అవార్డు అందచేయనున్నట్లు తెలిపారు.అర్హత, ఆసక్తి కలిగిన మహిళలు తమ దరఖాస్తులను జిల్లా సంక్షేమాధికారి కార్యాలయం, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు ,వయోవద్ధుల శాఖ, హనుమకొండ జిల్లా కార్యాలయములో ఫిబ్రవరి 17 తేదీలోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి సబిత తెలిపారు.

పురాతన బావిని పూడ్చి వేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న పురాతన బావిని పూడ్చివేయాలని లేదా రక్షణ ఏర్పాటు చేయాలని సీతంపేట ఉపసర్పంచ్ తోకల భగవాన్‌రెడ్డికి ఎంపీఓ రవిబాబు ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని సీతంపేటకు చెందిన గోపరాజు సాంబయ్య ఇంటి సమీపంలో ఇదే గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తోకల భగవాన్‌రెడ్డికి సొంబంధించిన పాడుబడ్డ వ్యవసాయ బావితో ప్రమాదం ఉంది. దీంతో బాధితుడు సాంబయ్య ఫిర్యాదు మేరకు ఎంపీఓ రవిబాబు విచారణ జరిపి గ్రామ ఉపసర్పంచ్ తోకల భగవాన్‌రెడ్డికి ఉత్తర్వులు జారీ చేశారు. పాడుబడ్డ వ్యవసాయ బావిఉపయోగంలో లేదని, గ్రామానికి ప్రారంభంలో, బాధితుడి ఇంటికి సమీపంలో ప్రమాదకరంగా ఉందని విచారణలో తేలింది. దీంతో పంచాయతీరాజ్ చట్టంప్రకారం ఉపసర్పంచ్ తోకల భగవాన్‌రెడ్డికి తన పాడుబడ్డ వ్యవసాయ బావిని పూడ్చి వేయాలని లేని పక్షంలో బావి చుట్టు రక్షణగా గోడ నిర్మాణం చేయాలని ఎంపీవో రవిబాబు జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ప్రజల్లో విశ్వాసం కల్పించేందుకు కవాతు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాతిమా నగర్ నుంచి దర్గా బంధం చెరువు క్రాస్‌రోడ్డు మీదుగా ఫాతిమా నగర్ చౌరస్తా వరకు డీసీపీ జితేంద్ర ఆదేశాల మేరకు కాజీపేట సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఇన్స్పెక్టర్లు,6 ఎస్ఐ, 8 ఏఎస్ఐ, 8హెడ్‌కానిస్టేబుల్, 40మంది పోలీస్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ప్రజల్లో విశ్వాసం కల్పించేందుకు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు రవికుమార్, ప్రమోద్ కుమార్, శ్వేత ఏఎస్ఐలు నరసయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల వికాసంలో బాలవికాస పాత్ర కీలకం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళల వికాసంలో బాలవికాస పాత్ర కీలకం కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ ఇందిరాకాలనీ కమిటీహాల్ ప్రాంగణంలో బాలవికాస మహాసభ ప్రోగ్రాం ఆఫీసర్ లాతాప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కార్పోరేటర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ మహిళల అభ్యున్నతి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. మహిళా అభివద్ధే ధ్యేయంగా, అనాథలకి అండగా స్వంతకుటుంబం వల్లే కలయికతో ముందుకెళ్తున్న బాలవికాస వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సేవా సంస్థ ప్రతినిధులు జ్యోతి, శౌరీల, శోభ, నిర్మల, పద్మ, రూప, రమ పాల్గొన్నారు.

ఏఈగా బాధ్యతలు స్వీకరించిన మంగమ్మ

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి విద్యుత్ ఏఈగా మంగమ్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఏఈగా పనిచేసిన సంపత్ రెడ్డిబదిలీపై కమలాపూర్ మండలం ఉప్పల్‌కు వెళ్లగా ఆయన స్థానంలో ఏఈగా మంగమ్మ వచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది రౌతు రమేష్, శ్రీనివాస్, రాజేందర్, వాజీద్, రాజులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని వేలేరు పీచర క్రాస్ రోడ్డువద్ద ద్విచక్ర వాహనం రోడ్డు పనులు చేసే వాహనాన్ని ఢీ కొనడంతో ప్రమాదం జరిగి వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన మనుక సాంబరాజు ద్విచక్ర వాహనంపై వేలేరు నుండి పెద్దపెండ్యాలకు వెళతున్నక్రమంలో రోడ్డుపనులు చేసే వాహనను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. రోడ్డు పనులు చేసే వాహనచోదకుడు బానోతు లింగం అని తెలిపారు. సాంబరాజు గాయాల పాలవడంతో ఎంజిఎంకు తరలించినట్లు తెలిపారు.

అనారోగ్యంతో కానిస్టేబుల్ సంపత్ మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సంపత్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం హైదరాబాద్ ఆసుపత్రిలో మృతి చెందాడు. మృదుస్వభావి, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి అధికారుల మన్ననలు పొందుతూ ఉండేవాడు. గతకొంతకాలంగా సంపత్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అయన మృతి పట్ల ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్, ఎస్సైలు దేశిని విజయ్‌కుమార్, భరత్, ఏఎస్సై జనార్దన్, నందమాచారిలతో పాటు తోటి పోలీసు సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంపత్ మృతి కుటుంబానికి తీరనిలోటని ఆయన కుటుంబానికి పోలీసుశాఖ నుంచి వచ్చే ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూస్తామని ఏసీపీ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ పరిధిలోని మూడవ డివిజన్ ఆరెపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు సేవా భావంతో పనిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని అందులో భాగంగానే ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.

సంతులాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

సంత్ సేవాలాల్ భగవాన్ 284 జయంతి వేడుకలు బుధవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బంజారాల అభివృద్ధికి కోసం చైతన్య పరుస్తూ జాతి సంరక్షణకు పాటుపడాలని పిలుపు నిచ్చాడని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్‌బి సీఐ బాలాజీ వరప్రసాద్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రవి రాజ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఫణిధర్, ఆర్.ఐ లాల్‌బాబు, ఏ.ఓజయరామ్, డీపీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-గూడూరు

ఎంపీపీఎస్ భూపతిపేట పాఠశాలలో బుధవారం స్వయంపరిపాల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తరగతి బోధనలో పాల్గొనడం జరిగింది. హెడ్మాస్టర్‌గా సిహెచ్ తనుష్, మండల విద్యాధికారిగా టీ.అంజలి, జిల్లా విద్యాధికారిగా పి.దినేష్, ఉపాధ్యాయులుగా వైష్ణవి, ఆకాష్, రాంచరణ్, హర్షవర్ధన్, శ్రీజ, నవ్య, రితిక, రాఘవ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లారెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, నీరజ, వసంత, శ్రీకళ, దేవిలు పాల్గొన్నారు.

వరిపంటలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలో బుధవారం వరి పంట పొలాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రు నాయక్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి, గూడూరు వ్యవసాయ శాఖ అధికారి ఏ.రాకేశ్ లు పరిశీలించారు. వరి పొలాల్లో తెగుళ్ల నివారణకు పలు సూచనలు ఇచ్చారు. కాండం తొలిచు పురుగులు, మలి పురుగు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ పరిశీలనలో విస్తరణాధికారి అలేఖ్య రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

టైలరింగ్‌పై నైపుణ్యం పెంచుకోవాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రునాయక్

నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీలోని మహిళలు టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ పై నైపుణ్యం పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రు నాయక్ అన్నారు. బుధవారం గూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా రైతులకు ట్రైబల్ సప్లై కింద మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శత్రు నాయక్ మాట్లాడుతూ మహిళా రైతులు నైపుణ్యం తెలుసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులు మూడు రోజులపాటు నిర్వహిస్తారని ఉట్ల గ్రామపంచాయతీ చక్ర తండా గ్రామ పంచాయతీ మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి, శాస్త్రవేత్త రాంబాబు, గూడూరు వ్యవసాయ శాఖ అధికారి రాకేష్, గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్, ఏఈఓ అలేఖ్య రెడ్డి, 30 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

కాసింకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రానికి చెందిన జెడ్పీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కాసింకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాసిం జన్మదినం పురస్కరించుకొని కాసిం యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కాసింకు ప్రజాప్రతినిధులు అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గూడూరు ఎంపీపీకి పితృవియోగం...

గూడూరు ఎంపీపీ బానోత్ సుజాత తండ్రి గుగులోత్ ఈర నాయక్ బుధవారం మృతి చెందాడు. స్వగ్రామం బొల్లెపల్లిలో గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ సుజాతను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పరామర్శించారు.

అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వం అందించే అల్పారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్రోజు విజయ్ కుమార్ అన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులకు ఆకలితో ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అందించే అల్పాహారాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రత్యేక మెనూ ద్వారా ప్రభుత్వమే అల్పాహారం అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు బోధనపై ప్రత్యేక దృష్టిసారించి, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో అటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, విజయ్ కుమార్, యాకన్న, వెంకన్న, శ్రీనివాస్, హైమ పాల్గొన్నారు.

పంక్షన్ హాల్ ప్రారంభం

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని బిరిశెట్టిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌ను డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ బుధవారం ప్రారంభించారు. మండలంలోని ప్రజలకు పెళ్లిళ్ల,శుభకార్యాలకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రజలకు ఈ గార్డెన్ దగ్గరగా ఉండటంతో ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, ఎంపీపీ ఉమా రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఒల్లాద్రి మల్లారెడ్డి, కడుదు ల మధుకర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంటర్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు 19 థియరీ, 44 ప్రాక్టికల్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 3745 మంది జనరల్ కాగా, 8230 ప్రాక్టికల్స్ కు హాజరవుతున్నట్లు ఇంటర్ విద్యాశాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఫిబ్రవరి 15వ తేదీ నుండి ప్రాక్టికల్స్ ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు ఇంటర్ విద్యాధికారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చ్ 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీవరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు బస్‌లను సకాలంలో నడపాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్ చేపట్టాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. వైద్య శాఖ శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షిస్తుందన్నారు. 12 పోలీస్ స్టేషన్ పరిధిలో 12 రూట్లకు పోలీస్ శాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందితో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు అందించడం, జవాబుపత్రాలు ప్యాకింగ్ పటిష్టంగా సిసి కెమెరాల పర్యవేక్షణలో చేపట్టాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఇన్విజిలేటర్స్ అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, విద్యాశాఖ అధికారి రామారావు, విద్యుత్ శాఖ అధికారి నరేష్ పంచాయతీ అధికారి ధన్‌సింగ్, పోస్టల్ సూపర్డెంట్ రామచందర్, ఆర్టీసీ సూపర్డెంట్ ఎండి అజీముద్దిన్, పోలీస్, శాఖ వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-తొర్రూరు

కంటి చూపు మందగించి నేత్ర సమస్యలు ఉన్నవారికి కంటి వెలుగు వరమని, వారి జీవితాల్లో కాంతులు నింపేలా వైద్యులు తగు చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. బుధవారం తొర్రూర్‌లోని కంటి వెలుగు శిక్షణ శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. కంటి చూపు కోల్పోయిన వారిని గుర్తించి కంటి వెలుగు ద్వారా చూపును ప్రసాదించే దిశగా బాధ్యతగా వైద్యులు విశిష్ట సేవలు అందించాలన్నారు. పేరు నమోదు రిజిస్టర్ పరిశీలించి ఎంతమంది కంటి చూపు పరీక్షలకు వస్తున్నారని, ఆధార్, ఫోన్ నెంబర్లు విధిగా నమోదు చేయాలని, కంటి వెలుగు ప్రాధాన్యత గురించి విస్తృత ప్రచారం ప్రజల్లో కల్పించాలని, నమోదులో సమస్యలు తలెత్తకుండా చూడాలని, కంటి చూపు పరీక్షించే విధానాన్ని పద్ధతులను పరిశీలించి రిజిస్ట్రేషన్‌లో ఏమైనా సమస్యలు తలెత్తుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ అవసరమగు వారికి శస్త్ర చికిత్సలకు పంపాలని, అద్దాలు అవసరం ఉన్నవారికి వెంటనే కళ్లజోళ్లను అందించాలని, కంటి వెలుగుతో అంధత్వాన్ని తొలగించుటకు విశిష్ట కషి, సేవలను అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎల్.రమేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మురళీధర్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ నిరంజని, మెడికల్ ఆఫీసర్ మేరాజ్, ప్రియాంక, నందన, ఎంపీ ఓ గౌస్, ఆర్ ఐ ప్రవీణ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

గిరిజనుల కోసం అభివృద్ధి కోసం కృషి చేసిన ఆదివాసుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ 284వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నట్లు ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ తెలిపారు. నలుగూరు మండల కేంద్రంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు వీరన్న నాయక ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భోగి బండోర్ మహాన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలం క్రితం లంబాడీలు వారి వేషాధారణ వారి సంప్రదాయాలు వారి జీవనం వెనుకబడి ఉందని అది గమనించిన శ్రీ సంతోష్ సేవాలాల్ లంబాడీల జాతి అభివృద్ధి చెందాలని, చిన్ననాటి వయసులోనే లంబాడీలను వారి ఎదుర్కొనే సమస్యలను గుర్తించి ఆండాలలో గూడాలలో గ్రామాలలో లంబాడలపై జరిగే అన్యాలను అక్రమాలను తెలుసుకొని మనకు ఈ విధంగా నష్టం జరుగుతుందని వారికి తెలియజెప్పి మనమంతా ఐక్య మధ్యత ఉండి మన సమస్యలు మనం పరిష్కరించుకోవాలని లంబాడీలకు తెలియజేసిన వ్యక్తి శ్రీ సంతోష్ సేవాలాల్ అని కొనియాడారు. ఇప్పటికైనా మనం అందరం పైకి వచ్చి మన రిజర్వేషన్ కోసం మన అబివృద్ధి కోసం గతంలో సోనియాగాంధీ గుర్తించిందని నేటి వరకు ఎవరు పట్టించుకున్న దాఖలు లేవని అన్నారు. ఇప్పటికైనా మన జాతి అంతా కలిసికట్టుగా ఉండి మన అభివృద్ధి కోసం కృషి చేసుకోవాలన్నారు. మనం చేసిన ఉద్యమానికి నేడు తండాలను గ్రామపంచాయతీగా ప్రకటించుకున్నామని వాటి అభివృద్ధి కోసం కూడా పోరాటాలు చేయాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు నెహ్రూ నాయక్, డాక్టర్ మురళి నాయక్, దస్రు నాయక్, నారాయణ, శంకర్ నాయక్, కిషన్ నాయక్, డిసిసి జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి, ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు ఏదేళ్ల యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ శాఖ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డి.యం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి హరీష్ రాజు తెలంగాణ హెల్త్ ఎడ్యుకేటర్స్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ -2023 బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వారి మాట్లాడుతూ ఈ డైరీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, హెల్త్ కు సంబంధించిన పర్ఫామెన్స్ ఇండికేటర్స్ అన్ని కూడా చేర్చడం జరిగిందని, ఆరోగ్య కార్యక్రమాలు, వాటి విధివిధానాలు కూడా చేర్చడం జరిగిందని అన్నారు. ఆరోగ్య ఫీల్డ్ స్టాఫ్ అందరికి కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందనిఅన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని మీరు, వంద రోజులలో, అవగాహన కల్పించి అందరికీ కంటి పరీక్ష చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష్, ప్రోగ్రాం డాక్టర్ సుధీర్ రెడ్డి, కె.వి.రాజు,ఐసీ డిప్యూటీ డెమో, ఇన్చార్జి సూపర్డెంట్. రవికుమార్, డిపిఓ రుక్ముద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, మహేందర్ రెడ్డి, వృద్వి, గోపి, కృష్ణార్జునరావ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆఫీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

మానుకోట మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సెలవు ప్రకటించినట్లు కార్యదర్శి రాజేంద్ర తెలిపారు. 17వ తేదీన వ్యాపారస్తుల కోరిక మేరకు, 18వ తేదీన శివరాత్రి పండుగ సందర్భంగా, 19వ తేదీన ఆదివారం, 20వ తేదీన అమావాస్య ఉన్నందున సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. రైతుల నాలుగు రోజులు సరుకులు తీసుకురావద్దని 21వ తేదీన యధావిధిగా మార్కెట్ ఉంటుందని తెలిపారు.

రాష్ట్రంలో మోసగాళ్ల పాలన : షర్మిలా

నవతెలంగాణ-జనగామ డెస్క్

మతతత్వాన్ని రెచ్చగొడుతున్న బిజెపి దేశంలో మత పిచ్చి పార్టీగా మారిందని వైయస్సార్ టిపి అధినేత్రి వైయస్ షర్మిల ఆరోపించారు. వైయస్సార్ టిపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాప్రస్థాన యాత్రలో భాగంగా బుధవారం మండలంలోని శాతాపురం క్రాస్ రోడ్డు వద్ద ప్రారంభమైన పాదయాత్ర తొర్రూరు, లక్ష్మీనారాయణ పురం క్రాస్ రోడ్డు, పాలకుర్తి, దర్దేపల్లి, కంబాలకుంట తండా, మల్లంపల్లి, వావిలాల గ్రామాల్లో కొనసాగింది. పాదయాత్ర సందర్భంగా మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు గూడ రవీందర్ తీసుకువచ్చిన కల్లును వైయస్ షర్మిల తాగి రుచి చూసింది. షర్మిల పాదయాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అంతకుముందు పాలకుర్తిలో జరిగిన సభలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం పాటు పడాల్సిన బిజెపి హిందూయిజం ముసుగులో మతతత్వాన్ని రెచ్చగొడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజా ఉద్యమాలతో, సకల జనుల సమ్మెతో సాధించుకున్న తెలంగాణలో మోసగాళ్ల పాలన కొనసాగుతుందని, హామీలను అమలు చేయడంలో విఫలమైన కేసీఆర్ ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. పాలకుర్తి నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామపంచాయతీల నిర్వహణ పట్ల చులకన చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాదయాత్ర ముసుగులో కారు యాత్ర చేస్తున్నారని, అది పాదయాత్ర కాదు దొంగ యాత్ర అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లాకావత్ విజయ్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి ధారావత్ గణేష్ నాయక్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాడెం శాంత కుమార్, పుట్ట రామ్ రెడ్డి, అప్పం కిషోర్, అమరేందర్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలి

డిఈఓ రామారావు

నవతెలంగాణ-మహబూబాబాద్

పదవ తరగతిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని డిఈఓ రామారావు అన్నారు. బుధవారం డీఈఓ కార్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు వస్తే ఓరియంటేషన్ పై సన్నాహక సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు మాట్లాడారు. ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 మండలాల్లోని 21 కేంద్రాలలో 10వ తరగతి విద్యార్థులకు వస్తే ఓరియంటేషన్ ఉంటుందని చెప్పారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థి హాజరయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణుడు అయ్యే విధంగా, బాగా చదివే పిల్లలకు 10 జీపీఏ వచ్చే విధంగా శిక్షణ ఇవ్వాలని కోరారు. ఈ సంవత్సరం మహబూబాబాద్ జిల్లాను పదవ తరగతిలో ఉన్నతమైన స్థానం పొందేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ మహంకాళి బుచ్చయ్య క్వాలిటీ కోఆర్డినేటర్, జిల్లా మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు నాలుగు రోజులలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాలలోని ప్రతి ఐదుగురికి, ఒక స్టడీ మెటీరియల్ సెట్ చొప్పున అందజేస్తారని చెప్పారు. ఈ సమావేశంలో ఆంగ్లం విషయం నుండి, మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ, బయగాని రామ్మోహన్, తెలుగు ఐలయ్య, హిందీ ప్రేమ్ సాగర్, గణితం పురుషోత్తం గౌడ్, భౌతిక శాస్త్రం ఓం ప్రకాష్, జీవశాస్త్రం హంస్సేన్, ఇతర రిసోర్స్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల దన్నసరి గ్రామం రేకులతండాలో బంజారా గురువు సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా దన్నసరి గ్రామ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో బోగ్ బండారో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వొలం చంద్రమోహన్, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, జాటోత్ హరి నాయక్, ఎంపీటీసీ బాలు నాయక్, బాటోత్ వెంకన్న (పూజారి), బాటోత్ బొంద్యాలు, బాటోత్ రాములు, బాటోత్ వెంకన్న, బాటోత్ బాలు, బాటోత్ లాల్యా నాయక్, సోమ్లానాయక్, తేజవత్ లాల్ సింగ్, చిన్న రాములు, లచిరామ్ నాయక్, ధరంసోత్ సురేష్, దుర్గ నాయక్, బాటోత్ భీమా, బాటోత్ శ్రీను, భూక్య నరేష్, తేజావత్ రాజేష్, ధరవత్ శ్రీను, బాలు, భూక్య రెడ్డి, రాజేష్, వెంకన్న, దుర్గ ప్రసాద్, తరుణ్, రంగా, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు వెలుగు ప్రసాదించిన సేవాలాల్

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

అభివృద్ధికి దూరంగా చీకట్లో ఉన్న బంజారాలను వెలుగులోకి తీసుకురావడంలో సంత సేవాలాల్ చేసిన కృషి అభినందనీయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్‌లోని అనంతరం సేవాలాల్ ఆలయంలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ భోగి బండరో కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. బిసంత్ శ్రీ సేవాలాల్ జయంతి సందర్భంగ మహబూబాబాద్‌లోని అనంతరం శివారులో ఉన్న సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయం దగ్గర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి భోగి బండారో కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతు బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి సంత్ సేవాలాల్ మహారాజ్. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా, గుత్తి సమీపంలోని రాంజీ నాయక్ తండాలో 1739 ఫిబ్రవరి 15న జన్మించారు అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్, క్రమశిక్షణ కలిగిన ఒక బాలజ్ఞానిగా, బంజారా జాతి కులదైవంగా భావించే "సాత్ భవానీ" ఏడుగురు దేవతలలో ఒకరైన "మెరమ్మ యాడ్"కి భక్తి భావం కలిగినవాడిగా, పశువులను కాసే ఓ సాధారణ లంబాడీ తల్లి బిడ్డగా పెరిగాడు అన్నారు. 18వ శతాబ్దంలో సంభవించిన ఓ కరువుతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న బంజారా జాతికి ధైర్యం,భరోసానిచ్చి, భవిష్యత్తుకు బాట వేసిన వ్యక్తి సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. బంజారా జాతిలో ప్రధానం గా ఉన్న మూఢ నమ్మకాలను ఆయన పోగొట్టాడు. ఇప్పుడి బ్రిటీష్ వారు బంజారాలను "క్రిమినల్ ట్రైబ్స్"గా చిత్రీకరించిన సందర్భంలో సంఘ ద్రోహులుగా, బందిపోట్లుగా ముద్ర వేస్తే అటువంటి వాటికి దూరంగా ఉండాలని, జంతువులను వేటా దరాదని, హింస చేయకూడదని. సంచారజీవనం సాగించకుండా స్థిర నివాసం ఏర్పరచుకోవాలని నలుగురికి మంచి చేయాలే తప్ప చెడు చేయవద్దని, పాశ్చాత్య సంస్కృతి పారదోలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గిరిజన సోదరులు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, పాల్గొన్నారు.

ట్రెజరీ పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ట్రెజరీ బిల్లులన్ని ఆర్థిక సంవత్సరంలోనే చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు సైదులు పాషా అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో టోకెన్ నెంబర్ పడి ఈ కుబేర్ పూర్తయిన బిల్లులన్నీ ఇదే ఆర్థిక సంవత్సరంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్, మండల బాధ్యులు ఎస్కె. మీరా, కొండ్లె. రమేష్ జి వెంకట్ రామ్ నరసయ్య వై. యాకయ్య పి. యాదగిరి, జవహర్ లాల్, ఎస్ వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, బి శ్రీనివాస్, టి శ్రీనివాస్లి, అనిత, జి వీరభద్రం, బి సర్దార్, %క్ష్మ%. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని బలపరచాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

మనువాద గ్రంథాన్ని నిషేధించాలని భారత రాజ్యాంగాన్ని బలపరచాలని కెవిపిఎ జిల్లా కార్యదర్శి డి రామ్మూర్తి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యనమల్ల కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సంఘం లిజిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తిలి పాల్గొని ప్రసంగించారు. చాతుర్వర్ణ వ్యవస్థను బలపరుస్తూ మనువాద గ్రంథాన్ని అమలు చేయడం సిగ్గు చేటన్నారు. మనువాద గ్రంధాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని పాలకులు తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రంలో ఉన్న బహుజన కులాలను, ఐక్యం చేస్తూ ఆందోళనలు,పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పూర్వం దళిత, బహుజనులకు విద్యలేదని భూములు కూడా ఉండొద్దని మనుధర్మ గ్రంథం చెబుతుందని, ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. మనుషులను మనుషులుగా చూడలేని మనుగ్రంధం ఎవరి ఉపయోగాల కోసం, ఎవరి ప్రయోజనాల కోసం, అమలు చేస్తున్నారో కేంద్ర ప్రభుత్వ స్పష్టం చేయాలన్నారు. పాలకులు తమ నిర్ణయాన్ని, మార్చుకోవాలని రాజ్యాంగానికి నష్టం కలిగించే ఏ పని చేసినా ఉపేక్షించేది లేదని, వారు కేంద్ర ప్రభుత్వం హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మందుల మహేందర్, మచ్చ వెంకటేశ్వర్లు, శేషం భిక్షం, బెజ్జం ఐలయ్య, పులి రాజేష్, నాగెల్లి సురేష్, చేపూరి గణేష్, బల్లెం మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర తొమ్మిదవ రోజు

నవతెలంగాణ-దేవరుప్పుల

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా తొమ్మిదవ రోజు మండల కేంద్రం నుండి ధర్మపురం మీదుగా పాలకుర్తి కొనసాగింది. జనగామ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన పాదయాత్ర మండల కేంద్రం నుండి ధర్మపురం మీదుగా సాగింది. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతుతో రాష్ట్ర పాలన ఏ విధంగా ఉందని చర్చించారు. అనంతరం గంగాదేవి అమ్మ గుడి వద్ద గొల్ల కురుమలు అందజేసిన గొర్రె పిల్లను తీసుకున్నారు. అనంతరం పత్తి రైతులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. ధర్మపురం గ్రామంలో డబుల్‌బెడ్ రూమ్‌లలో ఖాళీ మద్యం బాటిల్‌ను చూసి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిరిసిల్ల రాజయ్యకొమ్మూరి ప్రతాపరెడ్డి, ధన్వంతి, ఇందిర, లక్ష్మీనారాయణ నాయక్, జిల్లా నాయకులు నల్ల శ్రీరాములు, ప్రదీప్ రెడ్డి, మండల నాయకులు పెద్ది కృష్ణమూర్తి, ధర్మారెడ్డి, ఎర్రయ్య, మహ్మద్ జాకీర్, పులిపంపుల భాస్కర్, పెద్ద ఎత్తున ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధి మానేరు, దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న నైనగుళ్ళ మహ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 18 న నిర్వహించే ఆరవ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు మీడియా కు ప్రత్యేక ఆహ్వానం పలికారు. బుధవారం ఆహ్వాన పత్రికను ఐజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, మండల కమిటీ సభ్యులు చొప్పరి రాజు కు ఆహ్వాన పత్రిక అందజేశారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కంటి వెలుగు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో కంటివెలుగు పై బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ కానాం అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాళేశ్వరం పీహెచ్‌సీ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఏ స్వామి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, లెక్చరర్స్ రాజు, శ్రీనివాస్ మునగయ్య, రజిత, విజయకుమార్, రమేష్, ఆశ రుద్ర, అంగన్ వాడీ వర్కర్ సునిత, వీఆర్ఎ బాలరాజు, వీఓప రహిమున్నిస్సా పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహనా సదస్సు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగ అధ్యాపకులు అస్రా సుల్తానా ఆధ్వర్యంలో బుధవారం ఫైనాన్షియల్ వీక్-2023 కార్యక్రమంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. డిజిటల్ ఇండియా గ్రూప్-20 లో భాగంగా ఆర్బిఐ జిల్లా ప్రత్యేక కౌన్సిలర్స్ జెమ బాలకష్ణ ఈ జ్యోతి, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, బి లక్ష్మారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రహత్ ఖానం పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అధ్యాపకులు రమేష్, విజయ్‌కుమార్ శ్రీనివాస్, రాజు,మునయ్యా, రజిత, రాజేందర్, మహేష్ పాల్గొన్నారు

ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు సిరికొండ అభిమాని మూసాపురి రవీందర్ తల్లి సరోజన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి రాగా బుధవారం తెలంగాణ తొలి శాసన సభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం బీసీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మతి చెందిన కల్వచర్ల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కుమ్మరి పల్లె గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు గంచి రవి కూతురు రిషిత సారీ ఫంక్షన్ కు హాజరై ఆశీర్వదించారు. నైన్‌పాక గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉపసర్పంచ్ భర్త నాగుల తిరుపతి కుటుంబాన్ని, తాడిచెట్టు పై నుండి పడి తీవ్రంగా గాయపడ్డ మండ రమేష్‌ను పరామర్శించారు. బాసింగుపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన తోటకూర రమణయ్య కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు చింతల రమేష్, కత్తి సంపత్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గునిగంటి మహేందర్ గౌడ్, సర్పంచ్ హజ్జిర బేగం శంసోద్దీన్, తొట్ల లక్ష్మి ఐలయ్య సాంబయ్య నైన్ పాక ఎంపీటీసీ కట్టకోళ్ల రమేష్, నాయకులు సతీష్, యుగంధర్ పాల్గొన్నారు.

నేడు మహిళలకు జిల్లా స్థాయి చెస్ పోటీలు

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర క్రీడా శాఖ వారి ఆదేశానుసారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్స్ నేడు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో ఉదయం 11 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పివిఆర్ చారి బుధవారం తెలిపారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన రన్నర్ అండ్ విన్నెర్స్ ను ఎల్బీ స్టేడియం హైదరాబాదులో ఈనెల 17 న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు నేరుగా రావచ్చునని, ఇతర వివరముల కొరకు ఫోన్ నెంబర్ 89192749 60, 733 032 6241 లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఆనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్-భూపాలపల్లి, ములుగు
గురువారం 16 ఫిబ్రవరి 2023

డిజిటల్ లావాదేవీలు సులభతరం : కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

డిజిటల్ లావాదేవీలు సులభతరం, సురక్షితమని, వాటి నిర్వహణలో జాగరూకత పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి నిర్వహించిన 2కె వాకథాన్ వాక్‌ను అదనపు కలెక్టర్ వైవీ గణేష్, ఎల్డిఎం రాజుకుమార్‌తో కలసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రజలను ఆర్థిక అక్షరాస్యత వైపు నడిపించాలని వ్యూహంతో రిజర్వు బ్యాంకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. చేతి వేళ్ళ ద్వారా డిజిటల్ బ్యాంకింగ్‌ను 365 రోజులు 24 గంటలు నెఫ్ట్, ఆర్టిజిఎస్, ఐఎంపిస్, యుపిఐ ద్వారా నగదు రహిత లావాదేవీలు నిర్వహించుకోవచ్చని అన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బ్యాంక్ ఓటిపి లు కాని, పిన్ నెంబర్లు కానీ గోప్యంగా ఉంచాలన్నారు. ఉచితంగా వచ్చే డబ్బులకు ఆశపడి వివిధ లింకులను తెరిచి మోసపోవద్దని అన్నారు. మోసపోయినట్లు భావిస్తే 1930, 14448 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. డబ్బును పొదుపు చేసే అలవాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని బ్యాంకుల ఈ వారం రోజులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. ఎల్డిఎం రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 17 వరకు ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా ఫారెస్ట్ కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి వెంకటరమణ చారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డీపీఆర్ఓ రఫీక్, డీఎంహెచ్ఓ ఏ అప్పయ్య, స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శ్యాం కుమార్, ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్, యూబీఐ, డీసీసీ, హెచ్డీఎఫ్‌సీ, కెనరా బ్యాంకు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డిటీడబ్ల్యూఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో డిటీడబ్ల్యూఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని గిరిజన ఆదివాసి సంఘ నాయకులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎటువంటి షరతులు లేకుండా అర్హులయినా ఆదివాసీలకే పోడు భూముల పట్టాలు ఇవ్వాలన్నారు. 11కులాలను ఎస్టీ జాభితాలో చేర్చడం పై ఆదివాసీల ఆందోళనలో ఉన్నారన్నారు. మహాదేవపూర్ మండలం లో ఉన్న మాడ కార్యాలయాన్ని ఏటూరునాగారం ఐటీడిఏ కార్యాలయానికి తరలించడంతో స్థానిక ఆదివాసీలు నష్ట పోతున్నారని అన్నారు. విద్య వైద్య సదుపాయలకు నోచుకోవడం లేదని అన్నారు. ఆదివాసీలను కించపరిచే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోని, ఆదివాసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఎస్టీ జాబితాలోచేర్చే తీర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చెపాడతామని హెచ్చరించారు. నాయకపోడ్ సేవాసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలం మల్లేష్ జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి రాంనేని సురేందర్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుమార్, ఆదివాసీ. జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి మల్లేష్, డివిజన్ కార్యదరి రాంనేని అశోక్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గొరిగే కిరణ్, నాయకపోడ్ సేవాసంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రాంచంద్రం, జిల్లా కార్యవర్గ సభ్యులు సదువలి తదితరులు పాల్గొన్నారు

నేటి తరానికి ఆదర్శనీయం శేషగిరి జీవితం : ఏఐటీయూసీ

నవతెలంగాణ-భూపాలపల్లి

కార్మిక వర్గాన్ని ఏకం చేసి ఉద్యమాలకు ఊపిరి పోసి కార్మిక వర్గానికి థేవూరి శేషగిరిరావు చేసిన సేవలు మరువలేనివని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ కొనియాడారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో థేవూరి శేషగిరిరావు 75 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఏఐటీయూసీ తో జతకట్టి సింగరేణిలో మొట్టమొదటిసారి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించి నాటి సింగరేణి సంస్థను నేడు ప్రభుత్వ రంగ సంస్థగా మారడానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సింగరేణిలో కార్మికులకు రావాల్సిన అనేక హక్కుల సాధించడం కోసం కృషి చేశాడని గుర్తు చేశారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. డ ఆయన ఆశయాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు మాతంగి రామచందర్, జి శ్రీనివాస్, తోట రామ్ చందర్, రవికుమార్, ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, పి శ్రీనివాస్, విష్ణు, పల్లి కష్ణ , కాపు సిలువేరు తిరుపతి, యు కుమారస్వామి, రవీందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మోసపు పథకాలతో ఓటర్లను ఆకర్షిస్తున్నారు : బీజేపీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

అబద్ధపు ప్రచారాలు మోసపు పథకాలతో ఓటర్లను ఆకర్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర కష్ణవేణి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కర్లపల్లి శక్తి కేంద్రం ఇంచార్జ్ ఇక రాంబాబు అధ్యక్షతన మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో ప్రజాగోష బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎనిమిది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలన విధానాలను ఎండగట్టారు. ప్రజా సంక్షేమాన్ని దాటవేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. బూత్ కమిటీ సభ్యులు జాడి కిరణ్, సంద్ర గూడెం బూత్ అధ్యక్షులు, అజ్మీరా లలిత, ఎట్టి చెన్నయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ,ప్రచార కార్యదర్శి రుద్రారం సురేష్, మెరుగు సత్యానారాయణ, కొత్త సుధాకర్ రెడ్డి, ఎద్దునూరి రమేశ్, రామచంద్రు,. తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగోస - బీజేపీ భరోసా
కార్నర్ మీటింగ్

బీజేపీతోనే దొర పాలన అంతం

మంగపేట : తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుతోనే దొర పాలన అంతం కానున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతల పూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కష్ణలు అన్నారు. బుధవారం మండలంలోని కోమటి పల్లిలో శక్తి కేంద్రం ఇంచార్జ్ కల్తి రామకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ కార్నర్ మీటింగ్‌ల వారు మాట్లాడారు. బూత్ కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను వెలుగులోకి తెచ్చి కేసీఆర్ బండారం బయటపెడుతున్నామన్నారు. మండల అధ్యక్షుడు లోడే శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్, జిల్లా అధికార ప్రతినిధి రెడ్డివాసుదేవ రెడ్డి, జిల్లా యువమోర్చా అధ్యక్షులు సురేందర్, మండల ఉపాధ్యక్షులు చీకట్ల యకస్వామి, బూత్ అధ్యక్షులు మధుకర్, సుధాకర్, రమేష్, జిల్లా, పాల్గొన్నారు

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన తుమ్మ బాలశివ రెడ్డి మరణించగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క వారి పార్థివ దేహానికి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. బూర గణేష్,తేజవత్ రాజు కుమార్ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను సీతక్క పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,సర్పంచులు ఇన్నారెడ్డి,ఎండీ అహ్మద్ పాషా,కిసాన్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి చిట్టి లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య,మొగిలి, అక్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు జయమ్మ మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు జయమ్మ(50) బుధవారం ఉదయం వాహన ప్రమాదంలో మృతిచెందారు. పాఠశాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉదయం హనుమకొండ నుండి పాఠశాలకు కార్లు వస్తున్న క్రమంలో పోలీసు వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో జయమ్మ గాయాలై చికిత్స పొందుతూ మృతిచెందారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు స్థానికులు ఘన నివాళులర్పించారు.

ఆలయానికి రాజా మేళ తాళం వితరణ

నవతెలంగాణ-గణపురం

మండలం లోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామం శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి ఆలయనికి బుధవారం రాజ మేళ తాళంను భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామానికి చెందిన నల్ల ఇందిర సుఖేందర్ రెడ్డి, విహారిక రెడ్డి ఆలయ అర్చకులు రాజ్ కుమార్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో ఏడెల్లి శోభ మల్లారెడ్డి, రామీడి కోమల దేవి, ఏడెల్లి బక్కి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ ఆర్థికసాయం

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రానికి చెందిన కల్వచర్ల మల్లయ్య ఇటీవల మతి చెందగా మతుడి కుటుంబాన్ని బుధవారం మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాయకులు యుగంధర్ ఉప్పుల కిరణ్, శ్రీకాంత్, రాజమల్లు రవి కిరణ్ గట్టయ్య శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నాచారం కాంగ్రెస్ గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-మల్హార్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాదరావు ట్రస్టు చైర్మన్ శ్రీను బాబు, ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ చైర్మన్ దండు రమేష్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని నాచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీని నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా కన్నూరి రవి, బూత్ కమిటీ అధ్యక్షులుగా కన్నూరి అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఐత రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఇస్నపు రవి, అన్నాన్‌పల్లి సర్పంచ్ జగన్‌నాయక్ పాల్గొన్నారు.

ఖాజా పాషాకు సన్మానం

నవతెలంగాణ- ములుగు

బీఆర్ఎస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఖాజా పాషాను బుధవారం జిల్లా సీనియర్ నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ జాటోత్ లాల్ నాయక్, మాజి ములుగు పట్టణ అధ్యక్షులు మెర్గు సంతోష్, గుండాల నర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, కాళ్ల రామకష్ణ, నారా ప్రశాంత్, హరీష్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.